నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
సోమవారం | ఫిబ్రవరి 05, 2024 | www.navatelangana.com

ఎస్సీలు చైతన్యవంతులు కావాలి

- మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ



నవతెలంగాణ-వరంగల్

సమాజంలో మాదిగలు చైతన్యవంతులు కావాలని, అప్పుడే ఐక్యంగా ఉన్నప్పుడే అన్ని హక్కులను సాధించ గలమని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపకులు మిద్దెపాక రవీందర్ ఆధ్వర్యంలో సంఘ నాయకులు ఈనెల 7న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే మాదిగల ప్రజా ప్రతినిధులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే ఐక్యత లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఐక్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నిరంజన్, చిలుముల్ల రవి, కే. గంగరాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా 2కే రన్

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ తూర్పు నియోజకవర్గం ఖిలావరంగల్ గ్రౌండ్ వద్ద ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సంధర్భంగా ఆడేపు ఓవర్సీస్ కన్సల్టెన్సీ సీఈఓ ఆడేపు మధుసుధన్ అధ్వర్యంలో క్యాన్సర్ అవగాహనా సదస్సు లో భాగంగా 2కే రన్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. బీజేపీ వరంగల్ జిల్లా ఐటీ సోషల్ మీడియా కన్వీనర్ ఆడేపు వెంకటేష్ హాజరై మాట్లాడారు. క్యాన్సర్ భారిన పడకుండా తగిన ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని అన్నారు. ప్రతి రోజూ అరగంట పాటు మెడిటేషన్, యోగ తప్పకుండా చేయాలన్నారు. ప్రతి నెల సేవలతోపాటు అవగాహనా సదస్సులు ఏర్పాటు చేస్తున్న ఆడేపు మధుసుధన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రన్‌లో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రౌండ్ వాకర్స్‌తో పాటు ఓవర్సీస్ కన్సల్టెన్సీ అధినేతలు, డాక్టర్స్, వ్యాపారవేత్తలు, గ్రౌండ్ లోని ప్లేయర్స్ పాల్గొన్నారు.



కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- మంత్రి కొండ సురేఖకు వినతి

నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో చాలా ఏళ్ల నుండి విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమ స్యలను పరిష్కరించాలని ఆదివారం ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో దేవదాయ, అటవీ, పర్యా వరణ శాఖ మంత్రి కొండ సురేఖకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల ను గత ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. సమాన పనికి సమాన వేతనం అందజేసి, రెగ్యు లర్ చేయాలని కోరారు. ఈ విషయాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి దష్టికి తీసుకుపోవాలని అన్నారు. నూతన కమిటీ వేసుకోవడానికి అను మతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండ శ్రీనివాస్, కొమ్ము తిలక్, కుమార్,ప్రసాద్, నరేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు నీటి సరఫరా బంద్

నవతెలంగాణ-వరంగల్

లోయర్ మానేర్ డ్యామ్ కరీంనగర్ పంప్ హౌస్ నిర్వహణ మరమ్మతులు కొనసాగు తున్న దృష్ట్యా ఎల్ఎండీ నుండి ధర్మసాగర్ 60 ఎంఎల్ డీ రెజర్వాయర్‌కు వచ్చే రా వాటర్ సరఫరా నిలు పుదల చేయడం కారణంగా వరంగల్ అండర్ రైల్వే జోన్ ప్రాంతంలో నేడు,రేపు రెండు రోజుల పాటు నీటి సరఫరా ఉండదని బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర నేడోక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా బల్దియా అండర్ రైల్వే జోన్ పరిధిలోని కరీమా బాద్, శివనగర్, రంగ సాయిపేట, శంభుని పేట, తిమ్మాపూర్, సింగారం, మామునూరు, బొల్లి కుంట, శాకరాశి కుంట, ఎస్. ఆర్.ఆర్. తోట, ఏక శిలా నగర్, కాశీ కుంట, ఖిలా వరంగల్, ధూప కుంట, వసంతపురం, స్తంభం పల్లి, నక్కల పెల్లి, లక్ష్మీపురం, బట్టుపల్లి, కడిపికొండ, రాంపూర్, మడికొండ, దేవన్న పేట ప్రాంతాలలో రెండు రోజుల పాటు నీటి సరఫరా ఉండదని, ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని ఎస్ఈ కోరారు.

ప్రజా సేవలో ఉన్నప్పుడే మన్ననలు

నవతెలంగాణ - పర్వతగిరి

ప్రజా ప్రతినిధులు ప్రజాసేవలో ఉన్నప్పుడే అందరి మన్ననలు పొందుతారని జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్ అన్నారు. మండలం లోని చెరువు కొమ్ము తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం ఐదు సంవత్సరాలు ముగిసి పదవి విరమణ పొందిన మాజీ సర్పంచ్ దేశీరాంను, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. పంచాయతీ కార్యదర్శి రమాదేవి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శాంతమ్మ, మాజీ సర్పంచ్ రమేశ్ నాయక్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, పాలక వర్గ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



ఘనంగా దళిత రత్న అవార్డు గ్రహీత శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - పర్వతగిరి

మండలం లోని కల్లెడ మాజీ సర్పంచ్,దళిత రత్న అవార్డు గ్రహీత చిన్నపాక శ్రీనివాస్ జన్మదిన వేడుకలను ఆదివారం బిఆర్ఎస్ పార్టీ క్యాంప్ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు జంగిలి బాబు, చింతనెక్కొండ మాజీ ఎంపీటీసీ దబ్బేట యాలాద్రి, ఏనుగల్లు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాసాని వెంకట్, బిఆర్ఎస్ పార్టీ దౌలత్ నగర్ యూత్ అధ్యక్షులు బర్ల రాజశేఖర్, బొట్ల భాస్కర్ పసుల శ్రీనివాస్, కందికట్ల ప్రవీణ్, బర్ల హరీష్, దాసరి సారయ్య దాసరి రాజు, బొట్ల సిద్దు, మేడి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నరసప్ప పల్లి గ్రామంలో దర్శనాల వెంకటేశ్వర్లు ఆవుల శ్రీకాంత్, శ్యామ్, ఆవుల ఓంకార్, కిన్నెర రాకేష్ ఎస్.కే.పి స్ట్రైకర్స్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌కి ముఖ్య అతిథులుగా పరకాల ఎస్సై రవీందర్, నడికుడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నర్సక్కపల్లి ఎంపీటీసీ బుర్ర దీప దేవేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కుమారస్వామి, పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మల్లారెడ్డి, పరకాల కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, డాక్టర్ రాజు, నడికుడ (మండల కోశాధికారి), నర్సక్క పల్లి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమేష్, వార్డు మెంబరు శ్రీధర్ రెడ్డి, వ్యాంసాని వెంకటేశ్వర్లు, బిక్షపతి, మంద నాగరాజు, మచ్చ సుమన్, చంద్రమౌళి, బుర్ర సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ పట్ల అవగాహనా సదస్సు.. నెల రోజులపాటు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ ఆరేపల్లి సమీపంలోని ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్, సీనియర్ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ తిప్పని అవినాష్ మాట్లాడుతూ క్యాన్సర్ వస్తే మరణమే అని ప్రజలలో ఒక అపోహ ఉందని, ముందుగానే గుర్తించగలిగితే క్యాన్సర్ నుండి బయట పడవచ్చునన్నారు. మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ మద్ది రాహుల్ నారాయణ మాట్లాడుతూ అన్ని క్యాన్సర్లు ప్రాణాంతకం కాదని, అన్నింటికి కీమో, రేడియేషన్ తప్పనిసరిగా చేయవలసిన అవసరం లేదన్నారు. వ్యాధి తీవ్రతను బట్టి నిర్ణయించవలసి ఉంటుందన్నారు.



క్యాన్సర్‌ను మొదటి దశలోనే గుర్తిస్తే మందులతో, ట్రీట్మెంట్ తో నయం చేయవచ్చునన్నారు.ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ తిప్పని సుమిత్ర మాట్లాడుతూ అలవాట్లతో సంబంధం లేకుండా మహిళలు ఎక్కువగా క్యాన్సర్ బారిన పడుతున్నారని అన్నారు 40 సంవత్సరాల వయసు దాటిన మహిళలు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని కోరారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంతోపాటు ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ప్రారంభించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఫిబ్రవరి4 నుండి మార్చి4వ తేదీ వరకు నెల రోజులపాటు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిమ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ వైద్య బృందంతోపాటు వాగ్దేవి, తాళ్ల పద్మావతి, బాలాజీ, జయముఖి కాలేజీల ఫార్మసీ విద్యార్థులు, ఫ్యాకల్టీ, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు డాక్టర్ చంద్రశేఖర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజుల వ్యవధిలోనే...

- తల్లీకుమారుల మృతదేహాలు లభ్యం
- అన్నారం షరీఫ్ దార్గలో ఘటన..

నవతెలంగాణ - పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ దర్గా చెరువులో 3రోజుల వ్యవధిలో తల్లి, కుమారుడి మృతదేహాలు లభ్యమయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.... గ్రేటర్ వరంగల్ పరిధి శంభునిపేటకు చెందిన వివాహిత తస్లీమా(23) ఆమె అత్తగారి ఇంట్లో నివాసం ఉంటోంది. బార్యభర్తల మధ్య గొడవలతో ఈనెల 1న తస్లీమా తన కొడుకు చిన్నారి తన్మార్(8నెలలు) ను తీసుకుని అత్తగారి ఇంటి నుంచి బయటకు వెళ్లి వస్తా అని చెప్పి వెళ్ళింది. ఎంతకి ఆచూకి తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈనెల 2న అన్నారం దర్గా చెరువులో గుర్తు తెలియని



వివాహిత మృతదేహం లభ్యం కాగా పోలీసుల విచారనలో తస్లీమాగా గుర్తించారు. చిన్నారి మృతదేహం కోసం మిల్స్ కాలనీ ఏసీపీ బోనాల కిషన్, సీఐ సురేశ్ స్థానిక ఎస్సైలు వీరభద్రరావు, వెంకన్న ఆదివారం అన్నారం దర్గా చెరువులో గాలింపు చర్యలు చేపట్టడంతో ఆదివారం చిన్నారి తన్మార్ శవం లభ్యమైంది. పంచనామ నిర్వహించి పోస్టు మార్ట నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా బాధిత కుటుంబ సభ్యులు తస్లీమా ఆమె కుమారుని మృతి పట్ల భర్త తన్వీర్ పై అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

నవతెలంగాణ - పర్వతగిరి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతీ ఒక్కరూ ఆచరణలో పెట్టడానికి కృషి చేయాలని డీబీఎస్ఏ,డిఎంఎస్ఏ భీమ్‌ద్రం వ్యవస్థాపకులు, శంభుక అవార్డు గ్రహీత డాక్టర్ నలిగంటి శరత్ అన్నారు. మండలం లోని అనంతారంలో ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమమం లో చౌటపల్లి సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్, మాజీ సర్పంచ్ తౌటి దేవేందర్,జే.వంశీకృష్ణ, స్థానిక నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

కార్మిక నిరసన ర్యాలీని జయప్రదం చేయాలి

- ఖిలా వరంగల్‌లో పోస్టర్ ఆవిష్కరించిన కార్మిక నాయకులు

నవతెలంగాణ - మట్టెవాడ

స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక చట్టాలను సవరించడాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 8వ తేదీన 'మాస (మజ్దూర్ అధికార్ సంఘర్ష్ అభియాన్) ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరుగు కార్మిక నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని ఖిలా వరంగల్ మధ్య కోటలో కార్మికులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించిన ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లో ముందుగా నిరసన ర్యాలీ ఉంటుందని తర్వాత వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రంను రాష్ట్ర గవర్నర్‌కు అందజేస్తామని అన్నారు. అలాగే సెంట్రల్ లేబర్



కమిషనర్‌కు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అంబానీ అదాని వంటి బడా కార్పొరేట్లకు అనుకూలంగా 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చిందన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ చర్య వల్ల ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యో గాలు భర్తీ కాకుండా కాంట్రాక్టీకరణ, ఔట్సోర్సింగ్ విధానాలు అమలవుతున్నాయని అన్నారు. యూనియన్ పెట్టుకునే హక్కుతో పాటు ఆయా ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులు నిరసన తెలియజే సే హక్కులు కూడా కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పని విధానాన్ని తీసివేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారని అన్నా రు. ఇప్పటికైనా కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసి ప్రైవేటీకరణ నిలిపివేయాలని, కనీస వేతనం నెలకు రూ.26000 అమలు చేయాలని అన్నారు. గృహ కార్మికులు ఐటీ కార్మికులు, అంగన్వాడి, ఆశా వర్కర్లు మరియు గ్రామీణ కార్మికులకు ఏడాది పొడవునా పని సామాజిక భద్రత, గౌరవ వేతనాలు కల్పిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకే ఎంఎస్ నాయకులు, రాచర్ల బాలరాజు ఐఎఫ్టియు నాయకులు మన్నె నారాయణ గద్దల ప్రభాకర్ రాజు ఏలియాలతోపాటు, సౌందర్య కోమలత అఫ్జల్ బి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కారం కోసమే...

- విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్‌ర్సన్ కె తిరుమల రావు

నవతెలంగాణ-వరంగల్

విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సేవలకు సంబంధించిన సమస్యల ఫిర్యాదుల గురించి నార్తర్న పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పరిధిలోని డివిజన్స్‌లో వరంగల్, గన్‌పూర్, మహబాద్, కరీంనగర్ రూరల్, పెద్దపల్లి, ఖమ్మంలో ప్రకటిత స్థలాలలో కార్యాల యంలో లోకల్ కోర్ట్స్ ఉదయం 10:30 నిమిషాల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్‌ర్సన్ కె తిరుమలరావు ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారుల నుండి విద్యుత్ సమస్యలపై విద్యుత్ సరఫరాలో తరచుగా వచ్చు అంతరాయాలు కొత్త సర్వీ సుల్లు, విద్యుత్ వినియోగదారుల సమస్యలు, విద్యుత్ సేవలలో జాప్యం తదితరవాటి కోసం ఫిర్యాదులను స్వీకరించి పరిష్కారిస్తామని అన్నారు. టీఎస్ ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం ఫోరం లోకల్ కోర్టులు నిర్వ హించి పరిష్కరిస్తామన్నారు. ఈనెల 6 నుండి వరంగల్ శంభునీ పేట 33/11 కే.వి కరీమాబాద్ సబ్‌స్టేషన్, కరీమాబాద్, మామునూరు, శంభునిపేట పరిధి వారు ఈనెల 7నుండి, జనగాం గన్పూర్ 33/11 కే.వి శివుని పల్లి సబ్ స్టేషన్ గన్పూర్, రాజవరం, శివునిపల్లి, జాఫర్గడ్, ఈనెల 8 నుంచి మహబూబాద్, కేసముద్రం 33/ 11 కెవి ఇనుగుర్తి సబ్‌స్టేషన్, ఇనుగుర్తి కేసముద్రం, ఈనెల 9 నుండి కరీంనగర్ కరీంనగర్ రూరల్ అలుగు నూరు 33/11 కే.వి చెంజర్ల సబ్ స్టేషన్, అలుగు నూరు చెంజర్ల, మాన్ కొండూరు, ఈనెల 13 నుండి పెద్దపల్లి, కాల్వ శ్రీరాంపూర్ 33 / 11 కెవి, కాల్వ శ్రీరాంపూర్ సబ్‌స్టేషన్ ఓదెల పొత్కపల్లి,కాల్వ శ్రీరాంపూర్, ఈనెల 14 నుండి ఖమ్మం, రఘునాథ్ పాలెం 33/11కె.వి మంచుకొండ సబ్ స్టేషన్, బల్లేపల్లి మంచుకొండ రఘునాథపాలెంలో లోకల్ కోర్ట్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిజిఆర్ఎఫ్ చైర్‌పర్సన్ తో పాటు ఆర్ చరణ్ దాస్ పాల్గొంటారని అన్నారు. డివిజన్ ల లోని విద్యుత్ వినియోగదారులు పాల్గొని సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ కాశిబుగ్గ

కాశిబుగ్గలోని నరేంద్ర నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఓపెన్ ఇంటర్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ వరంగల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ శంకర్ రావు మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ విధానం వలన గహిణిలకు, వివిధ కారణాలతో చదువు మానేసిన వారికి, ఉద్యోగులకు పదోన్నతి పొందేందుకు మంచి అవకాశం అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినిగం చేసుకోవాలని కోరారు. అనంతరం నరేంద్ర నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఎస్ఎస్సి, ఇంటర్ తరగతులను శంకర్ రావు పర్యవేక్షించారు. సకార్యక్రమంలో ఓపెన్ స్కూల్ సెంటర్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ అజయ్ బాబు, డాక్టర్ రవీందర్, కుమారస్వామి, దినేష్, అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల కమిటీ అధ్యక్షుడిగా ఐత రాజు

నవతెలంగాణ - రాయపర్తి

మండలంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాల నూతన కమిటీని ఆదివారం దళిత రత్న అవార్డు గ్రహీత, కమిటీ గౌరవ అధ్యక్షుడు ఐత యాకయ్య ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షుడిగా ఐత రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఐత రాజు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవాలు అంబెడ్కర్, బాబు జగ్జీవన్ రావ్ ఆశయ సాధన కోసం పనిచేస్తానని తెలిపారు. అణగారిన వర్గాల కోసం ఎనలేని కషి చేసిన జాతీయ నాయకుల అడుగుజాడల్లో నడవలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఎంపీటీసీ ఐత రాంచందర్, ఐత బ్రహ్మం, ఐత గడ్డం కుమర్, దళిత రత్న గ్రహీత ఐత మల్లేష్, ఐత బాబులాల్, ఐత శంకర్, ఐత రవి, పీరని రాజు, ఐత భాస్కర్, పీరని రవీందర్, కంతుల జంపాయ, కరుణాకర్, నల్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా రహమత్

నవతెలంగాణ - చెన్నారావుపేట

మండలంలోని పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా హడక్ కమిటీ అధ్యక్షుడు ఎల్ సంతోష్, ఎన్నికల అధికారి ఎర్ర శ్రీనివాస్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. సంఘం అధ్యక్షులుగా ఎస్.డి రహమత్, అసోసియేట్ అధ్యక్షులుగా వీర్య, ఉపాధ్యక్షులుగా శంకర్, ప్రధాన కార్యదర్శిగా చరణ్ కష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్‌గా నీల, అనిల్ కుమార్, ఆర్ శంకరయ్య, ఎం మంజులలను ఎన్నుకున్నారు. అనంతరం మహిళా విభాగం సమితి అధ్యక్షురాలుగా పి స్వర్ణలత, మహిళా ప్రధాన కార్యదర్శిగా బీ శైలజలను ఏకగ్రీవంగా ప్రకటించినట్లు తెలిపారు. జిల్లా హడక్ కమిటీ కార్యదర్శి బోలేషావలి పాల్గొని మాట్లాడారు. చెన్నారావుపేట సమితి పరిధిలోని నెక్కొండ, దుగ్గొండి, చెన్నారావుపేట మండలాలో ప్రభుత్వ పాఠశాలలో మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న పంచాయతీరాజ్ నాలుగవ తరగతీ ఉద్యోగుల సంఘం ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన అధ్యక్షుడు ఎండి రహమత్ మాట్లాడుతూ సహకరించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సమితి అధ్యక్షులు ఏ కుమారస్వామి, కార్యదర్శి వనజ, పూర్ణచందర్ వెంకన్న, చంద్రకళ, పాల్గొన్నారు. ఈ సమావేశంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ రాజేంద్రప్రసాద్

నవతెలంగాణ - మట్టేవాడ

ప్రజా సేవకుడిగా భారతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్‌గా ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్న డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ వరంగల్ అర్బన్ ప్రధాన కార్యదర్శిగా ఆదివారం నియమితులయ్యారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం అర్బన్ వరంగల్ అధ్యక్షులు అప్పరాజు రాజు నియమాక పత్రాన్ని డాక్టర్ రాజేంద్రప్రసాద్ కు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జజుల శ్రీనివాస్ గౌడ్, సలహాదారు డాక్టర్ తాళ్ల రవి రాష్ట్ర కార్యదర్శి వడ్లకొండ వేణుగోపాల్ రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికష్ణ లకు ధన్యవాదాలు తెలియజేసారు. బీసీలకు తగిన గుర్తింపు వచ్చే విధంగా రాజకీయంగా ఆర్థికంగా బీసీలు ఉన్నత స్థాయికి ఎదిగేలా తనవంతుగా కషి చేస్తానని హామీ ఇచ్చారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ - గీసుగొండ

మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పనికెల ఎల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా అవిషయాన్ని తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి తాను అందుబాటులో లేకపోవడంతో అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మర్రెడ్డి మాట్లాడుతూ అధైర్య పడొద్దని అన్నివిధాల అండగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్, మండల నాయకులు కొమ్ము శ్రీకాంత్,గ్రామ పార్టీ అధ్యక్షులు రాజు,మర్రి క్రాంతి,తోట కమలాకర్,కందికొండ రాజు, కొమ్ము మల్లస్వామి,తుప్పరి పున్నం,పరమేష్, నర్సిరెడ్డి,బొందాలు,సాంబయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మిత్రుల చేయూత

నవతెలంగాణ - నడికూడ

మండలంలోని కౌకొండ గ్రామంలో ఇటీవల మేకల యుగేందర్ మృతి చెందాడు. అతని స్నేహితులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి క్వింటా బియ్యాన్ని అందజేశారు. గురిజాల తిరుపతి, కుసుమ పట్టాభి, పేరువాళ శ్యామ్ రావు, చౌల్ల వెంకటేష్,బుష్షగాని శంకర్ రావ్, మహబూబ్ పాషా, పవన్, మేకల చిరంజీవి, రమేష్, మేకల సుమన్, మేకల తిరుపతి, బాగాజీ రామారావు, చుక్క మహేందర్, జన్నారపు శంకర్, మోరే తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
సోమవారం | ఫిబ్రవరి 05, 2024 | www.navatelangana.com

యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి వినతి



నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న 1445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని ఆదివారం టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో టీచర్స్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి స్పందిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ప్రయత్నం చేస్తానని, శాసనమండలిలో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్, నాయకులు ఆర్డీ ప్రసాద్, జరుపుల చందులాల్, డాక్టర్ మధుకర్, డాక్టర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు

నవతెలంగాణ-నయీమ్‌నగర్



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కోమటిపల్లి రైల్వేగేట్ నిపూర్ నగర్ ప్రవీణ్ రాజ్ మెమోరియల్ గ్రౌండ్‌లో వరంగల్ మిత్రమండలి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ క్రీడలను వల్ల మనోవికాసం కలుగుతుందని, యువత చదువుతో పాటు క్రీడల మీద దృష్టి సారించాలన్నారు. యువత ముఖ్యంగా చెడుఅలవాట్లకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్, వరంగల్ క్రికెట్ మిత్రమండలి, క్రీడాకారులతో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



56వ డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే నాగరాజు

నవతెలంగాణ-నయీమ్‌నగర్

56వ డివిజన్‌లో ఆదివారం రోజు రోడ్లు డ్రైనేజీలను ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు పట్టించుకోక వివక్ష గురైన సప్తగిరి కాలనీ, ఆర్టీసీ కాలనీ, పరిమళ కాలనీ, జవహర్ కాలనీ, ఎస్వీఎస్ హోమ్స్ కాలనీల్లో ఏఈ, డీఈలతో కలిసి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పర్యటించి అంతర్గత రోడ్లు, డ్రైనేజ్‌ల సమస్యలను స్మార్ట్ సిటీ, ఇతరత్రా ఫండ్స్ ద్వారా శాశ్వత పరిష్కార దిశగా ముందుకు తీసుకొని వెళ్తానని అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 56వ కార్పొరేటర్ సిరంగి సునీల్, బీర్రం రవీందర్ రెడ్డి డివిజన్ సీనియర్ నాయకులు కొంక హరిబాబు, కందుకూరి పూర్ణచందర్, జనుప సారంగపాణి, జనార్ధన్, ఎల్‌బిసి ప్రభాకర్,తో డివిజన్ నాయకులు, మహిళ నాయకురాలు, అనిత, గొడిశాల సంధ్య, గుగులోత్ స్వరూప, సుమజ తదితరులు పాల్గొన్నారు.



కిట్స్‌లో స్టూడెంట్ టెక్నికల్ సింపోజియం

నవతెలంగాణ-హసన్‌పర్తి

కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి స్టూడెంట్ టెక్నికల్ సింపోజియం సమశోధిని-23 టైటిల్‌ను స్పాన్సర్ చేసిన లీప్ జిఈఈ, బిఈఈ కిట్స్ వరంగల్ వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కిట్స్ వరంగల్ ఐయస్‌టిఈ కిట్స్ స్టూడెంట్ విద్యార్థి చాప్టర్, కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ టెక్నికల్ క్లబ్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్)తో పాటుగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోకరెడ్డి అన్ని విభాగాలు సంయుక్తంగా లీప్ జిఈఈ, బిఈఈ హన్మకొండ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ జియస్ గుప్తను శాలువతో సన్మానించి పుష్ప గుచ్ఛంతో పాటు షీల్డ్ అందచేశారు. ఈ సందర్భంగా జియస్ గుప్త మాట్లాడుతూ ఇటువంటి అవకాశం మాకు దక్కడం చాలా సంతోషం ఉందన్నారు.జిఆర్ఈ పోటీ పరీక్షల కోసం శిక్షణ అందజేస్తామని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిస్తూ విషయ పరిజ్ఞానం, నైపుణ్యాభివృద్ధికి నిష్ణాతులచే విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఇన్‌ఛార్జ్, ఇంటర్న్ షిప్స్ అండ్ యంఓయుస్ ప్రొఫెసర్ వి.రామయ్య, ఫెస్ట్ కన్వీనర్, డీన్ స్టూడెంట్ ఎఫైర్స్ ప్రొఫెసర్ వి.శంకర్, అసోసియేట్ డీన్, ప్రోగ్రామ్ కో-కన్వీనర్ అండ్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎం.నరసింహారావు,ఈఈఈ విభాగంహెడ్ డాక్టర్ జి.రాజేందర్, ఐయస్‌టిఈ, కిట్స్ చాప్టర్ ఛైర్మన్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, డాక్టర్ హెచ్. రమేష్ బాబు, ఈఈఈ విభాగపు కోఆర్డినేటర్స్ డాక్టర్ సునీల్ కుమార్, ప్రవీణ్, ఐటిడి హెడ్ డాక్టర్ టి.సెంథిల్ మురుగన్, డాక్టర్ బి.విజయ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండ 57 డివిజన్‌లో సిసి రోడ్డు, డ్రైన్ నిర్మాణం కోసం 50 లక్షల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం మొదటిసారిగా నియోజకవర్గంలోని 57వ డివిజన్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషకరమని, డివిజన్లో అనేక రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, డివిజన్ అభివృద్ధి ఏకైక లక్ష్యమని, డివిజన్‌ని ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 57వ డివిజన్ కార్పొరేటర్ నల్ల స్వరూపారాణి, మాజీ కార్పొరేటర్ ఏ.నాగరాజు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు బంక సతీశ్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

- మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయభాస్కర్

నవతెలంగాణ-కాజీపేట

క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ప్రస్తుత జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను ఎదుర్కోవడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం హాడుప్స ఆధ్వర్యంలో కాజీపేట తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో మూడు రోజులపాటు జరిగిన క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ హాజరై విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత అవసరమో క్రీడలు అంతే అవసరమని ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున పోటీలను నిర్వహించాలని తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సంఘం అధ్యక్షులు వర్ధమాన్ జనార్ధన్ మాట్లాడుతూ 1500 మందికి పైగా విద్యార్థులు పోటీలో పాల్గొన్నారని, తాళ్ల పద్మావతి కరస్పాండెంట్ తాళ్ల మల్లేశం, వంశీ ఎంతగానో సహకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, సలహాదారుడు బుచ్చిబాబు, కార్పొరేటర్ సోదా కిరణ్, సంఘం నాయకులు శంకర్, వేణుమాధవ్, వెంకట్ రెడ్డి, సతీష్, రామారావు, సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-హన్మకొండ

చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం హంటర్‌రోడ్‌లోని టీఎస్ యుటీఎఫ్ భవన్‌లో హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు ఎం. సదాశివరెడ్డి అధ్యక్షతన హనుమకొండ జిల్లా కమిటీ విస్తృత సమావేశం జరిగింది. అంతకుముందు విస్తృత కమిటీ సమావేశాల సందర్భంగా జాతీయ పతాకాన్ని, టీఎస్ యుటీఎఫ్ పతాకాన్ని సీనియర్ ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఉపాధ్యాయుల పిఆర్సి ఏరియర్స్, సరెండర్ బిల్లులు, టీఎస్జీఎల్ఐ, జీపిఎఫ్ బిల్లులు వెంటనే క్లియర్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలను వెంటనే ప్రకటించాలన్నారు. కోర్టు కేసులను క్లియర్ చేసి ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను నిర్వహించాలని, అందుకు ఆటంకంగా ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ప్రైవేట్ యూనివర్సిటీలను నెలకొల్పిందని ఫలితంగా పాఠశాల విద్య, కళాశాల విద్య ప్రైవేట్ రంగంలోకి వెళ్లిపోయాయని ప్రభుత్వ విద్యను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి కే.సోమశేఖర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు అయిపోగానే బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని,ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పండిట్, పీఈటీ అప్‌గ్రేడేషన్ పూర్తి చేయాలని, గురుకుల పాఠశాలలో కేర్ టేకర్లను నియమించాలని, కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశాల్లో పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్ నియమించాలని, పాఠశాల గ్రాంట్లను విడుదల చేయాలని, సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని, జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో సమయ వేళలు మార్చాలని, గురుకుల ఉపాధ్యాయులకు ఒకటే డైరెక్టరేట్ ఏర్పరచాలని, గురుకుల ఉపాధ్యాయులకు పారిటీ స్కేల్స్ ఇవ్వాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలని, మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆరు నెలల్లో పిఆర్సిని అమలు చేయాలని తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో పత్రికా సంపాదక వర్గ సభ్యురాలు ఏ.విద్యాదేవి, రాష్ట్ర కమిటీ సభ్యులు బద్దం వెంకట్రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సదాశివరెడ్డి, పెండెం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.రవీందర్, రాజు, ఎస్.జ్యోతి, వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.కుమార్, సుజన్ ప్రసాదరావు, కోశాధికారి డి.కిరణ్ కుమార్, కార్యదర్శులు సిఎస్ఆర్ మల్లిక్, ఎండి స్టాలిన్ బేగ్, చంద్రయ్య, శశిధర్ రెడ్డి, మోజెస్, డి.నవీన్ కుమార్, రాజారాం, ఆడిట్ కమిటీ కన్వీనర్ సదానందం,సభ్యులు జి.భాస్కరరావు, 14 మండలాల బాధ్యులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



వరంగల్‌లో రెండు ఎంపీ సీట్లను గెలవాలి

- రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్‌లో రెండు పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి కేంద్రంలో రాహుల్ గాంధీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు మహిళా కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పిలుపు నిచ్చారు. వరంగల్ పార్లమెంటు మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశానికి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు బంక సరళ అధ్యక్షత వహించగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో అవకాశం కల్పిస్తున్నామని గొప్పలు చెబుతూ నిరంతరం మహిళలపై వేధింపులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధ ప్రాతిపదికన పూర్తిస్థాయిలో కమిటీలను నియమించి క్షేత్ర స్థాయిలో మహిళా కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం 6 గ్యారంటీలతో పాటు మహిళల అభివృద్ధి కోసం పెద్దపీట వేసిందన్నారు. మహిళా మేనిఫెస్టో గురించి మహిళల అభిప్రాయాలను సేకరించి, రానున్న పార్లమెంటు ఎన్నికలలో మహిళలు అత్యధిక స్థానాలలో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా సునీత రావు పార్టీ అధినాయకత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రకటించే కార్పొరేషన్ నియమకాల్లో మహిళా కాంగ్రెస్ సేణులకు అధిక సంఖ్యలో కేటాయించాలని ఈ సందర్భంగా ఆమె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలుస్తామని తెలియజేశారు. టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మతిభ్రమించి ఏఐసిసి జనరల్ సెక్రెటరీ ప్రియాంక గాంధీ పైన ఆరోపణలు చేయడము చాలా సిగ్గుచేటని కవిత ప్రియాంక గాంధీని విమర్శించే స్థాయి నీది కాదని ప్రియాంక గాంధీ గురించి ఇంకోసారి మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, జనగాం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, స్వప్న, పిసిసి జనరల్ సౌజన్య, ఇంచార్జ్ పెద్ది సరిత సెక్రెటరీ సుగుణ, పెద్ద ఎత్తును మహిళలు పాల్గొన్నారు.

హాస్టల్‌లో విద్యార్థునీల ఆత్మహత్య బాధాకరం

భువనగిరి ఎస్సీ బాలికల హాస్టల్‌లో 10వ తరగతి చదువుతున్న ఇద్దరు బాలికలు గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడం బాధాకరమైన విషయమని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు అన్నారు. హైదరాబాద్ హబ్సిగూడకు చెందిన బాలికలు భువనగిరిలోని రెడ్డివాడ బాలికల ఉన్నత పాఠశాలలో హాస్టల్‌లో ఉంటూ 10వ తరగతి చదువుతున్నారు. తల్లిదండ్రులు ఎవరు కూడా అధైర్య పడకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సంపత్ సరళ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



16న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు

నవతెలంగాణ-నర్సంపేట

బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై ఈ నెల 16న చేపట్టనున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయు రాష్ట్ర కోశాధికారి, భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు వంగూరు రాములు కోరారు. ఆదివారం భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో రుద్రారపు పైడయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాములు ముఖ్య అతిథిగా మాట్లాడారు. దేశంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం బడా కార్పొరేట్ సంస్థలకు కట్టు బానిసలాగా పనిచేస్తుందన్నారు. కార్మిక ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులలో లక్షల కోట్ల రుణాలు తీసుకుకొన్న విజయ్ మాల్యా, నీరో మోడీ, లలిత్ మోడీ వంటి వారికి రూ.12 లక్షల కోట్ల బ్యాంక్ రుణాలను కరోనా కాలంలో మాఫీన చేసి ఊరట ఇచ్చిందన్నారు. అదే సామాన్య, మధ్య తరగతి, కార్మిక వ్యవసాయ, కార్మికులకు రైతులకు మాత్రం మొండి చెయ్యి చూపించిందని విమర్శించారు. రాబోయే ఎన్నికలలో మళ్లీ అధికారంలోకి ఎలా రావాలని ఎత్తుగడతో దేశంలో మతతత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తూ లౌకిక ప్రజాస్వామ్య రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుందన్నారు. రైతు, కార్మిక, వ్యవసాయ కూలీల, ఆదివాసీల హక్కులను కాలరాసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని దుయ్యబట్టారు. ఈ చర్యలను వెనక్కి కొట్టాలంటే దేశంలో మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా చేపట్టిన పోరాట స్ఫూర్తితో నేడు కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు ఆదివాసీలు కలిసి కేంద్ర ప్రభుత్వ తీరుపై పోరాడాలని కోరారు. ఇందుకోసం సమ్మెలో అత్యధిక పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీకి అభినందనలు తెలుపుతూ నూతనంగా ఎన్నికైన పట్టణాధ్యక్షులు రుద్రారపు పైడయ్యను శాలువాతో సత్కరించారు. నిర్మాణరంగ కార్మికుల చట్టాన్ని రక్షించుకుని పెండింగ్ సమస్యలు పరిష్కరించుకోవాలని ఇందుకోసం కార్మికుల పక్షాన పోరాడే సీఐటీయు అనుబంధ సంఘంగా ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతగిరి రవి, పట్టణ ఉపాధ్యక్షులు ఓదెల చంద్రయ్య, దేవాన్ల రాంబాబు, కానుగంటి రాజన్న, సహాయ కార్యదర్శి ఆడప వేణుగోపాల్ , కోశాధికారి కందికొండ రాజు తదితరులు పాల్గొన్నారు.



16న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 16న చేపట్టనున్న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు కోరారు. ఆదివారం వ్యకాస జిల్లా నాయకులు బుర్రి ఆంజనేయులు అధ్యతక్షతన నిర్వహించిన కార్మిక, కర్షక మండల సదస్సులో ముఖ్య అతిథిగా బాబు మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి దేశాన్ని దివాలతీసిందన్నారు. దేశానికి తిండిపెట్టే రైతులపై భారాలు మోపిందని, ఆహార వస్తువులపై జీఎస్టీ తీసుకొచ్చి నిత్యవసర ధరను పెంచి పేద, సామాన్యులపై తీరని భారం మోపిందన్నారు. ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చిన ఈ పదేండ్లలో 256 శాతం ధరలు పెంచాడని తెలిపారు. నల్ల చట్టాలు తీసుకొచ్చి రైతులను భూముల నుంచి వెళ్లకొట్టే ప్రయత్నం చేసిందన్నారు. రైతు ఉద్యమాలకు తలొగ్గి నల్ల చట్టాలు రద్దు చేస్తున్నట్టు ప్రకటించి అప్రకటితంగా అమలు చేస్తుందన్నారు. మరో వైపు 44 చట్టాలు రద్దు చేసి కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు.

వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసిందని కూలీల జాబ్ కార్డులకు, ఆధార్ కార్డులను అనుసంధానం చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఐదేండ్లగా బడ్జెట్ తగ్గించడం వల్ల కూలీలకు పనిదినాలు లేకుండా పోయాయని తెలిపారు. బీజేపీ అనుసరిస్తున్న ఈ విధానాలను వ్యతిరేకిస్తూ చేపట్టనున్న గ్రామీణ బంద్‌లో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఇందుకోసం ఇంటింటా కరపత్రం అందజేయాలని సూచించారు. ఈ సదస్సులో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొరబోయిన కుమారస్వామి, కట్కూరి శ్రీనివాసరెడ్డి, పెండ్యాల సారయ్య, రుద్రారపు లక్ష్మీ, కత్తి చిన్న కట్టయ్య, గట్ల నర్సింహారాములు పాల్గొన్నారు.



దౌర్జన్యానికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

- వ్యక్తిగత విషయాన్ని జనరల్ బాడీలో ప్రశ్నించడం సమంజసం కాదు
- ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని గ్రామాలలో నెలకొన్న సమస్యలపై చర్చించడానికి జరిగే మండల సర్వసభ్య సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధుల సాక్షిగా వ్యక్తిగత విషయంపై తనను ప్రశ్నిస్తూ దౌర్జన్యానికి పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అధికారులను కోరారు. మండల కేంద్రంలోని ఎంపీపీ చాంబర్లో ఆదివారం అయన విలేకరులతో మాట్లాడుతూ ప్రగతిసింగారం గ్రామానికి చెందిన మెతుకు ఆదిరెడ్డి 2017లో భద్రాచలం జిల్లా పర్ణశాలలో 3 లక్షల 20వేల మండపం పని తన వద్ద సబ్ కాంట్రాక్టు చేశాడని, పని పూర్తయిన 5 నెలలకు బిల్లు రావడంతో చెరువు పని చేస్తానని చెప్పడంతో మిషన్ కాకతీయ పథకంలో పులిగుండాల చెరువు పనులు అప్పజెప్పగా 10శాతం పనిచేసి వదిలి వేసినట్లు తెలిపారు. ఆ పని పూర్తి చేయకపోవడంతో నీటిపారుదల శాఖ అధికారులు నోటీసులు ఇచ్చి, టెండర్ క్యాన్సిల్ చేసి, తన కాంట్రాక్ట్ లైసెన్స్‌ను బ్లాక్ లీస్టులో పెట్టినట్లు తెలిపారు. చెరువులో నాలుగు ఫీట్ల వర్క్ పూర్తి చేయడంతో బిల్లు రికార్డ్ చేయలేదని తెలిపారు. దీంతో ఆదిరెడ్డి అప్పటి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జెడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆదిరెడ్డికి 5 లక్షల 30 వేల చెక్కు ఇచ్చినట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక లెక్కలు చూడగా 4 లక్షల 4 వేలు మాత్రమే పనిచేసినట్లు గుర్తించి ఆదిరెడ్డితో మాట్లాడమని సర్పంచ్ భర్త రమణారెడ్డికి చెప్పినట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి బిల్లులు రాకున్నప్పటికీ ఒప్పందం మేరకే చెక్కు ఇచ్చానని, ఆదిరెడ్డి అకౌంట్ నెంబరు ఇస్తే, చెక్కు రమణారెడ్డి దగ్గర పెట్టుకుంటే అమౌంట్ అందజేస్తానని తెలిపానని అన్నారు. ఆదిరెడ్డి రమణారెడ్డికి చెక్కు ఇవ్వకపోవడంతో తాను డబ్బులు చెల్లించలేదని, ఆదిరెడ్డి ఎప్పుడు తనను నేరుగా డబ్బులు అడగలేదన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న జనరల్ బాడీ సమావేశంలో లావాదేవీలతో సంబంధంలేని వ్యక్తితో ఆదిరెడ్డి, అర్చన దంపతులు వచ్చి దౌర్జన్యంగా, ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడడం ప్రభుత్వ నియమ, నిబంధనలను ఉల్లంఘించినట్లేనని అన్నారు. అనధికార వ్యక్తి మండల సభకు చొచ్చుకు రావడం సమంజసం కాదన్నారు. గతంలో అధికార పార్టీలో ఉన్న తాము ఎలాంటి దౌర్జన్యాలకు పాల్పడలేదని, పూర్తి కమిట్మెంట్‌తో పని చేశానన్నారు. ప్రభుత్వంలో ఉంటూ ప్రభుత్వ యంత్రాంగం పై దౌర్జన్యానికి పాల్పడ్డ వ్యక్తులపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని, అవసరమైతే ఉన్నతాధికాలను కలిసి విన్నవించుకుంటానన్నారు. దౌర్జన్యానికి పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కోరారు. ఈ సమావేశంలో పిఏసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ ధైనంపల్లి సుమన్, నాయకులు రామ్ శెట్టి లక్ష్మారెడ్డి, పోతు రమణారెడ్డి, గొట్టిముక్కల విష్ణు, గడిపే విజయ్ కుమార్, సదయ్య పాల్గొన్నారు.



ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలకు 332 మంది హాజరు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలకు 4వ రోజు 341 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 9 మంది గైరాజరై 332 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి బైరు శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకేషనల్ పరీక్షలకు 131 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 124 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని, 7 గురు గైరాజరైనట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం పరీక్షలకు జనరల్ కేటగిరిలో 286 మంది విద్యార్థులకు 280 మంది హాజరైనట్లు, ఒకేషనల్ విభాగంలో 90 మంది విద్యార్థులకు 4 గురు గైర్హాజరు కాగా 86 మంది విద్యార్థులు రాసినట్లు ఆయన తెలిపారు. నర్మెట్ట, పాలకుర్తిలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలను సందర్శించినట్లు డిఐఈఓ తెలిపారు.

పదవీ విరమణ పొందిన సర్పంచ్‌లకు సన్మానం

నవతెలంగాణ-తరిగొప్పుల



మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో ఇటీవల పదవీ కాలం పూర్తి చేసుకున్న సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యులకు గ్రామానికి చెందిన రెయిన్బో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకం రాజు ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అమీర్ శెట్టి వీరేందర్, ఉప సర్పంచ్ అరుణ, వార్డ్ సభ్యులు రాజు, రమేష్, జనమ్మ, యాదగిరి, శ్రీనివాస్, నవ్య, లావణ్యలను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. యూత్ సభ్యులకు సర్పంచ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ ఉప అధ్యక్షుడు రవి గౌడ్, హరి ప్రసాద్, అక్తర్, రాజు కుమార్, రాజు గౌడ్, ప్రసాద్, తరుణ్, రాజు, నాయకులు గాలి ఐలయ్య, బైరీ రమేష్, సిబ్బంది పోచయ్య, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.



జేపీ పాలకవర్గానికి ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రానికి చెందిన మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవీ విరమణ చేసిన మాజీ సర్పంచ్ బల్లెపు వెంకట నర్సింగరావు, మాజీ ఉపసర్పంచ్ కంచర్ల లతా యాదగిరితో పాటు పాలకవర్గానికి ఘనంగా శాలువాలతో పూలమాలతో మెమొంటోలతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. మాజీ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని ఆరోగ్యకరంగా ఉండడంలో గ్రామపంచాయతీ పరిశుద్ధ సిబ్బంది అందించిన సహాయ సహకారాలు మరువలేనివన్నారు.గ్రామాభివృద్ధి పథంలో నడిపించేందుకు తన వంతుగాఎల్లవేళల కృషి చేశానని, ఇందుకు సహకరించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్, ఎంపీటీసీ సభ్యులు జ్యోతి రజిత యాకయ్య, ఇల్లందుల స్రవంతి మొగిలి, కో ఆప్షన్ సభ్యులు నజీర్, కమల, రామయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల కో-ఆర్డినేటర్‌గా అనిల్ గౌడ్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



పార్లమెంట్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్‌గా నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బస్వగాని అనిల్ గౌడ్ నియమితులయ్యారు. ఆదివారం ఆయన నియోజకవర్గ కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా, పార్టీ ఉన్నతికి పాటుపడతానన్నారు. తనపై నమ్మకంతో బాధ్యత కల్పించిందుకు రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి, ప్రధాన కార్యదర్శి దిలీప్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జీ రమాకాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని తాటికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 31 ఏళ్ల క్రిందట పదవ తరగతి పూర్తిచేసిన ఆపూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం మల్లన్న గండి శివారు సమ్మక్క సారలమ్మ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. దాదాపు 50 మంది ఒకే చోట చేరి ఆనాటి మధురస్మృతులను స్మరించుకున్నారు. మొదటగా అనారోగ్యాలతో అకాల మరణం చెందిన ఉపాధ్యాయులు విద్యార్థులకు సంతాపాన్ని తెలిపారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉబ్బని మల్లేశం, వెంకటేశ్వర్లు, బాబురావు, రాజేందర్, మల్లేశం, పురుషోత్తం రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శేఖర్, శ్రీను, వెంకటేశం, వీరన్న, కొమురయ్య, వెంకటయ్య, మధుసూదన్ రెడ్డి, గోపాల రత్నం,వెంకటమ్మ, విజయ, రమాదేవి, మణెమ్మ నిర్మల, రమేష్, సుధాకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



కడియం ఆత్మీయులు బెల్దె వెంకన్న దంపతులకు ఆశీర్వచనం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా బీఆర్ఎస్ నాయకులు బెలిదే వెంకన్న వివాహ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి ఆత్మీయులు బెలిదే వెంకన్న దంపతులను శాలువాతో సన్మానించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బూర్ల శంకర్, గాదేపాక అయోధ్య, గాదెపాక సుధాకర్, మామిడాల లింగారెడ్డి, కోతి రాములు, రాపోలు మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీ బెల్లపు వెంకటస్వామి, యాదగిరి, నరేందర్, శ్రీనివాస్ రెడ్డి, ఆనందం, ఎల్మకంటి నాగరాజు, జీడి ప్రసాద్, గుర్రం ఫాతి కుమార్, యాట అశోక్, రాజు, రమేష్, సమ్మయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిని పూర్తి చేయాలి

- జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వద్దూరి

నవతెలంగాణ-కమలాపూర్

ఉప్పల్ గ్రామంలోని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జ్ పనులను వెంటనే పూర్తి చేయాలని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వద్దూరి అన్నారు. ఆదివారం మండలంలోని ఉప్పల్ ఫ్లైఓవర్ బ్రిడ్జిని వాసు వద్దూరి సందర్శించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏళ్ళు గడుస్తున్నా నేటి వరకు ఉప్పల్ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం నత్తనడకన సాగుతుందని ఈ బ్రిడ్జిని పట్టించుకునే నాధుడే లేకుండా పోయారన్నారు. ఈ ప్రాంత పార్లమెంట్ సభ్యులు, హుజురాబాద్ నియోజకవర్గం మాజీ తాజా శాసనసభ్యులు పట్టించుకున్న దాఖలాలు లేకపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడం వల్ల ఈ ప్రాంతం నుంచి రోడ్డు మార్గాన రాకపోకలు సాగిస్తున్న దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రైల్వే గేటు పడిన ప్రతిసారి గంటలు వేచి ఉండవలసిన పరిస్థితి ప్రయాణికులకు ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధ వహించి ఫ్లైఓవర్ బ్రిడ్జిని పూర్తి చేసి ప్రయాణికుల రాకపోకల అంతరాలను తొలగించాలని వాసు వద్దూరి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రెడ్డి, చింతకింద బాలకృష్ణ, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



కెనాల్ పనులు ప్రారంభించి మరిగడి చెరువును నింపాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకరెడ్డి

నవతెలంగాణ-జనగామ



కెనాల్ పనులను ప్రారంభించి మరిగడి గ్రామ చెరువులు నీళ్లతో నింపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మూకు కనకా రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఎం బృందం ఎర్రగుల్లపాడు నుండి మరిగడి గ్రామ చెరువు వరకు పెండింగ్‌లో ఉన్న కాల్వ పనులను పరిశీలించారు. సీపీఎం బృందానికి మరిగడి గ్రామ రైతులు నీటి సమస్యలను గురించి చెప్పారు. ఈ సందర్భంగా మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ కెనాల్ కాల్వ పనులు అసంపూర్తిగా ఉన్నాయని, భూమి కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం ఇప్పటి వరకు అందలేదన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి నిర్లక్ష్యం వల్లనే ఇలా జరిగిందన్నారు. రైతులు కోర్టుకెళ్లి స్టే ఆర్డర్ తీసుకొచ్చారన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రస్తుత ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చొరవ తీసుకొని భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు నష్టపరిహారం అందించి కెనాల్ పనులు పూర్తి చేయాలని కోరారు. మరిగడి చెరువుకి నీళ్ల రాకపోతే వందల మంది రైతుల వరి చేనులు ఎండి పోయే పరిస్థితి వస్తుందన్నారు. స్పందించకుంటే సీపీఎం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బోడ నరేందర్, జిల్లా కమిటీసభ్యులు పోత్నా నూరి ఉపేందర్, నాయకులు రామావత్ మీట్యు నాయక్,కూరాకుల శ్రీను, రామావత్ బిక్కు, కాసాని సిద్దులు, గుండెల్లీ రాజు గ్రామం రైతులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల సాధన కోసం పోరాడుతా

- బిఎన్ఆర్‌కెఎస్ రాష్ట్ర అధ్యక్షులు దరిపెల్లి చంద్రం

నవతెలంగాణ-ధర్మసాగర్



కార్మికుల హక్కుల సాధనకు నా ప్రాణం ఉన్నంతవరకు పోరాడుతానని బిఎన్ఆర్‌కెఎస్ రాష్ట్ర అధ్యక్షులు దరిపెల్లి చంద్రం అన్నారు. ఆదివారం మండలంలోని కారుణపురం గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గిన్నార్ మహేందర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులందరూ కలిసి కట్టుగా పనిచేయాలని, 1996లో ఉన్న కార్మిక చట్టం అమలు కోసం నా శ్వాస ఉన్నత వరకు పోరాడుతనని అన్నారు. అనంతరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెలిమెల రాములు మాట్లాడుతూ ప్రభుత్వంకు సభ్యత్వ నమోదు గుర్తింపు కార్డు పొందిన కార్మికుల వేల కోట్ల రూపాయలు, ప్రభుత్వ భవనాలు పై వస్తున్న 1 శాతం సేస్సు వేలకోట్ల రూపాయలని, మా కార్మిక సక్షేమం కోసం ఖర్చు పెట్టకుండా వేల కోట్ల రూపాయలను దుర్వినియోగం చేసిందని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మా వెల్ఫేర్ బోర్డుకి చెర్మెన్‌ని కూడా నియమించలేదని, అర కొర పథకాలతో మా పొట్టకొట్టిందని విమర్శించారు.గత ప్రభుత్వం మాకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని, ఇప్పుడైనా భవన నిర్మాణం కార్మికుల సమస్యలు నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న సంక్షేమ పథకాలను రెండింతలు చేయాలని, మీ సేవ నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సంక్షేమ పథకాల అప్లికేషన్లను రద్దు చేయాలన్నారు. కార్మికుల సమస్యలను నేరుగా అధికారులే తీసుకోవాలని కోరారు. నిజమైన కార్మికులను గుర్తించి వారికి 10 లక్షల వరకు పని ముట్ల మీద లోనూ సౌకర్యం కల్పించి ఆదుకోవాలన్నారు. కార్మికుల సభ్యత్వ కార్డు 60సం నిండిన వారిని బోర్డు నుండి తొలగిస్తుందని, దాన్ని శాశ్వత కాలం పని చేసే లాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్మికుల కోసం ఉచిత మోటర్ సైకిల్‌లను పంపిణీ చేసి ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎన్ఆర్‌కెఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి తొట్ల పర్శరములు, జిల్లా నాయకులు నల్ల స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు సాదిక్, జిల్లా నాయకులు గిన్నారపు రవి, జిరిపోతుల సారంగపాణి కోడూరి లింగాస్వామి తదితరులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

- శాయంపేట సీఐ మల్లేష్

నవతెలంగాణ-శాయంపేట

సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చని శాయంపేట సర్కిల్ సీఐ మల్లేష్ అన్నారు. మండలంలోని మైలారం గ్రామంలో శనివారం రాత్రి పోలీస్ జాగృతి కళాబృందం ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ మల్లేష్ పాల్గొని మాట్లాడుతూ మద్యం మత్తులోనే తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలిపారు. సైబర్ క్రైమ్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితులలో డయల్ 100 సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాలకార్మికులతో పనులు చేయించవద్దని, బాల్య వివాహాల నిర్మూలలకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. గుట్కా, గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలకు యువకులు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గంలో పయనిస్తూ గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. మూఢనమ్మకాలను నమ్మవద్దని సూచించారు. 4జి అంశాలపై కళాబృందం సభ్యులు పాటలు, సాంస్కృతిక ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దేవేందర్, సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్, జాగృతి కళాబృందం ఇంచార్జ్ ఏఎస్ఐ నాగమణి, కళాకారులు విలియం, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, విక్రమ్, చిరంజీవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పిట్టల రవి బాబుకు గ్లోబల్ కమ్యూనిటీ అవార్డు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



జూనియర్ చాంబర్స్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ (జేసీఐఏ) మంచిర్యాల్ చాప్టర్, ప్రతీ సంవత్సరం వివిధ రంగాలలో అత్యుత్తమ సేవలందిస్తున్న ప్రతిభావంతులను గుర్తించి ప్రతిష్టాత్మకమైనటువంటి అవార్డును సొసైటీకి అద్భుతమైన సేవా సహకారం, సేవాలు అందిస్తున్న వారికి ప్రోత్సాహంగా అవార్డులు ఇస్తోంది. ఆదివారం జరిగిన అవార్డు ప్రధానోత్సవంలో భాగంగా 2024 సంవత్సరానికి గాను పర్యావరణ సేవలు పర్యావరణ పరిరక్షణ విభాగంలో భాగంగా పర్యావరణవేత్త రవిబాబు పిట్టలను స్వచ్ఛందంగా గుర్తుంచి ఈప్రతిష్టాత్మకమైన అవార్డును 2024 ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజు ఆరుమోళ్ల మట్లాడుతూ స్వాలాభాపేక్షలేకుండా పర్యావరణాన్ని, సహజ వనరులను కాపాడుటలో తను వంతు పాత్రను పోషిస్తునాడని, పర్యావరణ రక్షణలో భాగంగా పర్యావరణ విద్య మాత్రమే తక్షణ కర్తవ్యమని, విద్యార్థులకు వివిధ కార్యక్రమాల ద్వారా విద్యార్థి వయస్సు నుండి ప్రకృతి విద్యలో పాటలు నేర్పుతున్నారని, అనేక స్వచ్ఛంద సంస్థల ప్రోత్సాహంతో ముందుకెళుతూ పర్యావణాన్ని రక్షించాలని కంకణం కట్టుకున్నారని కొనియాడారు.ఈ సందర్భగా అవార్డు గ్రహీత రవి బాబు పిట్టల మాట్లాడుతూ అవార్డుకు ఎంపిక చేసినందుకు అంతర్జాతీయ సంస్థ అయిన జేసీఐ, మంచిర్యాల అధ్యాయం సంస్థకు కృతజ్ఞతలు తెలుపారు. ఈ గ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డ్‌లు ప్రోత్సాహంతో పర్యావరణ పరిరక్షణ కోసం మరింత బాధ్యతతో పనిచేస్తానని చెప్పారు.



జాతీయ పురస్కారం అందుకున్న పొగాకు రాజేశ్వర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ, విశ్వకర్మ సేవా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్, స్వామీ వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని వివిధ సేవా రంగాల్లో కృషి చేసిన ఉత్తములకు జాతీయ పురస్కారాలను అందజేశారు. వరంగల్ జిల్లా గ్రేటర్ వరంగల్ మూడవ డివిజన్‌కు చెందిన ప్రముఖ సామాజిక వేత్త, సాంఘిక సంఘ సంస్కర్త, రంగస్థల నటులు పొగాకు రాజేశ్వర్ ఆదివారం వరంగల్ టీఎన్‌జీఓ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మాట్లాడుతూ పొగాకు రాజేశ్వర్ లాంటి అరుదైనా వ్యక్తులకు ఇలాంటి పారస్కారాలు అందజేయడం గొప్ప విషయం అన్నారు. సాంఘిక, రంగస్థల రంగాల్లో రాణిస్తూ వివిధ సేవా కార్యక్రమాలను నిర్వర్తిస్తూ అందరి మన్ననలు కళారంగంలో యాభైకి పైగా సంవత్సరాలుగా నటుడిగా రాణిస్తూ అనేక అవార్డులు పొంది, సహచర కళాకారులకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. నిత్య విద్యార్థిగా సాధన చేస్తూ ప్రతీ రంగంలో రానించ వచ్చని నిరూపించిన పొగాకు రాజేశ్వర్‌కు సొసైటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ పురస్కార గ్రహీత రాజేశ్వర్ మాట్లాడుతూ యువచైతన్య వెల్ఫేర్ సొసైటీ వారు నాలాంటి వారిని గుర్తించి వారిని సన్మానించడం అభినందనీయం అన్నారు. ఇలాంటి పురస్కారాలు అందజేయడం వల్ల సమాజంలో గల నాలాంటి వారికి ఉత్తేజం కలుగుతుందన్నారు. పొగాకు రాజేశ్వర్‌కు జాతీయ స్థాయిలో పురస్కారం లభించడం పట్ల ఆరేపల్లి గ్రామస్థులు, కళాభారతి సాంస్కృతిక సంస్థ సభ్యులు అభినందనలు తెలిపారు.



'నవతెలంగాణ' ఎఫెక్ట్

రోడ్డు మరమ్మతులు చేపట్టిన గుత్తేదారు

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని కటాక్షపూర్ వద్ద జాతీయ రహదారి 163 నిర్మాణం జాతీయ రహదారి నిర్మాణం కంపెనీ వృద్ధి ఇన్ఫ్రాస్ట్రక్చర్ పై నిర్లక్ష్యం వహిస్తున్న గుత్తేదారు అనే శీర్షికతో శుక్రవారం వార్త **'నవతెలంగాణ'**లో ప్రచురితమైంది. ఈ శీర్షికతో గుత్తేదారు, అధికారుల్లో చలనం వచ్చింది. మండలంలోని కటాక్షపూర్ చెరువు మత్తడిలో లెవెల్స్ కాటేజీ వద్ద రోడ్డు మరమ్మతులు, సిమెంట్ దిమ్మెలను ఆదివారం వృద్ధి కంపెనీ నిర్మాణం చేపట్టారు. దీనితో వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.



కార్యకర్తలను గుండెల్లో పెట్టి కాపాడుకుంటా

- రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ ఎంపీ ఆనంద్ కుమార్

నవతెలంగాణ-ఆత్మకూర్

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నాయకులను కష్టసుఖాల్లో అండగా ఉంటా వారిని గుండెల్లో పెట్టి కాపాడుకుంటానని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ ఎంపీ ఆనంద్ కుమార్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త గీసబోయిన యాదగిరి గౌడ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలా, నాయకుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి రవి, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మార్క కిరణ్ గౌడ్, మంచిగా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధికి శిక్షణ తరగతులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ గవర్నమెంట్ కళాశాలలో శనివారం వరంగల్ (హనుమకొండ) జిల్లాలో నమోదు చేసుకున్న కార్మికుల పిల్లలకు ఉచిత కెరీర్ గైడెన్స్ రెజ్యూమ్ ప్రిపరేషన్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ రమేష్ బాబు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీధర్, కాలేజి ప్రిన్సిపల్ ప్రిన్సిపల్ జి.రాజారెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులతో సంస్థ ఉచితంగా ఇచ్చే విద్యా కోర్సులను వినియోగించుకొని మంచి భవిష్యత్తు పొందాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం స్వయం ఉపాధికి నైపుణ్యాభివృద్ధికి వివిధ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారని. సెట్విన్, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ సంయుక్తంగా కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నారని, 46 కోర్సుల్లో యాప్ ద్వారా ఉచిత ఆన్లైన్ శిక్షణతో స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తుందని, విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం 200 మంది విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ యూ.నాగేశ్వరావు ప్రాజెక్టు లీడ్స్ సాదిక్, జి.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.





పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రానికి చెందిన మారేపల్లి చంద్రమౌళి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. చంద్రమౌళి కుమారుడు రాజుతో 1997-98 లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం బాధిత కుటుంబాన్ని సందర్శించి చంద్రమౌళి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్వింటాల్ బియ్యాన్ని అందించి తమ తాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రంగు వినోద్, బత్తుల రవి, కొత్తపల్లి రవి, బూర రవీందర్, మారపల్లి సుధాకర్, రాజేందర్, దైనంపల్లి రాజు పాల్గొన్నారు.



జాతీయ రహదారిపై వాహనాలు నిలుపరాదు : ఎస్ఐ కొంక అశోక్

నవతెలంగాణ-దామెర

జాతీయ రహదారి 163 పై వాహనాలు నిలుపరాదని దామెర ఎస్సై కొంక అశోక్ అన్నారు. ఆదివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో జాతీయ రహదారి పక్కనే చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారులతో మాట్లాడారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా వాహనాల రద్దీ పెరగడంతో వాహనదారులు తమ ప్రయాణంలో రహదారులపై వాహనాలు నిలుపరాదన్నారు. రహదారి పక్కనే వాహనాల పార్కింగ్ కోసం ప్రదేశాలు ఏర్పాటు చేశామని ఆ ప్రదేశాల్లోనే వాహనాలు నిలుపుకొని విశ్రాంతి తీసుకోవచ్చని తెలిపారు. చిరు వ్యాపారులు జాతీయ రహదారికి దూరంగా తమ వ్యాపారాలు నిర్వహించుకోవాలని తెలిపారు. జాతరకు వెళ్లే భక్తులు పోలీసుల సూచనలకు అనుగుణంగా తమ ప్రయాణాన్ని సాగిస్తూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రయాణికులకు ఏమైనా సమస్యలు ఏర్పడితే పోలీస్ శాఖ వారి టోల్ ఫ్రీ 100కు తెలియజేయాలని ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ సూచించారు.

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన దాస్యం వినయభాస్కర్

నవతెలంగాణ- హనుమకొండ



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్ ఆదివారం ర్యాద పూర్వకంగా కలిసి భద్రకాళీ అమ్మవారి అందజేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ ఇటీవలే పూర్తి ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలో అడుగు పెడుతున్నారని, ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ప్రజాక్షేత్రంలో ఉండేందుకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఈ సందర్భగా కోరారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం విలేజ్ జెడ్పీ హైస్కూల్లో ఆదివారం 2005-06 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొత్త జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పాజిటివ్ దృక్పథంతో మెలగాలని, అది జీవితంలో ఉన్నత స్థానానికి తీసుకువెళుతుందన్నారు.అనంతరం హెచ్ఎంతోపాటు ఉపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మి నారాయణ, వాణి, సూర్యప్రకాష్, బండి లక్ష్మణ్, బండారు మధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బైరబోయిన అశోక్, గుండు శ్రీకాంత్, అల్వాల కుమార్, దాసరి కుమార్, చక్రధర్, గణేష్, మైబెల్లి, పెసర ఖాసీం, ఆరెందుల నరేష్, ఆకుతోట వెంకటేశ్వర్లు, రాసాల అశోక్, నాగెల్లి శ్రీనివాస్, మాసాడి సంతోష్, వేముల సుధాకర్, డొనికల రాజు తదితరులు పాల్గొన్నారు.

చెకుముకిలో సత్తా చాటిన వివేకవర్ధిని విద్యార్థులు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండలంలోని వివేకవర్ధిని విద్యార్థులు సత్తా చాటినట్లు పాఠశాల కరస్పాంటెండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ను శనివారం జిల్లా అధ్యక్షకార్యదర్శులు బ్రహ్మం, దయానంద్, ముఖ్య అతిథి జాయింట్ కలెక్టర్ డేవిడ్ రాజ్, అతిథులు నెహ్రూ రాథోడ్, వెంకట్రాములు, డాక్టర్ అనిల్ గుప్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో శ్రీ వివేకవర్ధినీ విద్యార్థులు చెరుకు హార్షిని, సయ్యద్ అర్షియా, బీరెళ్ళి ఓం సాయిలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

నవతెలంగాణ-తొర్రూరు



రెగ్యులర్ కాకుండా మిగిలి ఉన్న కాంట్రాక్టు అధ్యాపకులను వెంటనే క్రమబద్ధీకరించాలని ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బరిగల నారాయణ ప్రభుత్వాన్ని కోరారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండలో మంత్రి కొండా సురేఖను కోరారు. ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం-2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ పలు సాంకేతిక కారణాలతో అనేకమంది కాంట్రాక్టు అధ్యాపకులు మిగిలిపోయారని, జనరల్ కళాశాలల్లో 25 మంది, ఒకేషనల్ కళాశాలల్లో 411 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు రెగ్యులర్ కాలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి వారి సర్వీసులను క్రమబద్ధీకరించి ఆదుకోవాలని కోరారు. మంత్రి సురేఖ సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. విద్యార్థులను ఉత్తమ మానవ వనరులుగా తయారు చేసేందుకు అధ్యాపకులు కృషి చేయాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాచర్ల కరుణాకర్,ఆర్షం జనార్ధన్, నాయకులు బన్న ఐలయ్య, భూక్యరాజు, కిషన్, రాము తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే మురళి నాయక్

నవతెలంగాణ-ఇనుగుర్తి



మహబూబాబాద్ జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిసిసి జిల్లా అధ్యక్షులు జిన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పాత తండా సర్పంచ్ ఇస్లావత్ బాలు నాయక్‌ని ఆదివారం ఘనంగా సన్మానించారు. అనంతరం మురళి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో లేకున్నా పార్టీ తరపున రెండు పర్యాయాలు సర్పంచ్‌గా గెలిచి కోమటిపల్లి, పాత తండా గ్రామానికి ఎనలేని సెవలు అందించారని, టిఆర్ఎస్ పార్టీ ప్రలోభాలకు ఏ రోజు లొంగకుండా పార్టీ మారకుండా పార్టీ కోసం కృషిచేసిన సర్పంచ్ ఇస్లావత్ బాలు నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ బాలు నాయక్ మాట్లాడుతూ నాకు 10 సంవత్సరాలు సేవా చేసే భాగ్యం కల్పించిన ఉమ్మడి కోమటిపల్లి గ్రామ ప్రజలకు జీవితాంతం రుణ పడిఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కురెళ్ళి సతీష్ కుమార్, జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.



సీపీఐలో చేరిన మద్దివంచ మాజీ ఉప సర్పంచ్

నవతెలంగాణ-గార్ల

మండలంలోని మద్దివంచ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ లావుడ్యా భీముడు నాయక్ ఆదివారం సీపీఐలో చేరారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో భీముడు నాయక్‌ను సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ్ సారధి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మద్దివంచ ఉప సర్పంచ్ గా ఉన్న భీముడు నాయక్ ఇటీవల న్యూ డెమోక్రసీ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా విజయసారధి మాట్లాడుతూ సీపీఐ పార్టీ విధానాలు నచ్చి పార్టీలోకి వచ్చిన భీముడు రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కట్టె బోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి జంపాల వెంకన్న, నాయకులు కార్యదర్శి రమేష్, జనార్దన్, బట్టు వీరన్నడి. వీరన్న, కె.భిక్షమయ్య, భీమ్లా, వెంకన్న, సక్రు, పిచ్చయ్య, దాదెమియ్యా తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



రైలు కిందపడి దుర్మరణం పాలైన రైల్వే ఉద్యోగి పాండు కుటుంబానికి రైల్వే శాఖ నుంచి 25 వేలు, సిసిఎస్ నుంచి మంజూరైన 10 వేల రూపాయలను మృతుని భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సెక్షన్ ఇంజనీర్ రాజమౌళి,మజ్దూర్ యూనియన్ సెక్రటరీ యుగంధర్ యాదవ్, వైస్ చైర్మన్ భాస్కరరావు, జేఈ సురేష్ సుధాకర్, వంశీ, రమేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ పై అవగాహన అవసరం

- లయన్స్ క్లబ్ మండలాధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దవంగర



క్యాన్సర్ వ్యాధిపై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరమని లయన్స్ క్లబ్ పెద్దవంగర మండలాధ్యక్షుడు ఏదునూరి సిరి శ్రీనివాస్, కోశాధికారి మొర్రిగాడుదుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం క్యాన్సర్‌డేనుపురస్కరించుకుని, మండల కేంద్రంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రథమ దశలోనే వ్యాధిని గుర్తించి, చికిత్స అందిస్తే అరికట్టవచ్చునని అన్నారు. క్యాన్సర్ వ్యాధి సోకి ప్రతి సంవత్సరం మరణాల రేటు గణనీయంగా పెరుగుతుందన్నారు. ప్రతి ఐదుగురిలో నలుగురికి క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ అవుతుందని, మొదటి దశలో గుర్తించక పోవడం వలన సుమారు 11 లక్షల మంది క్యాన్సర్ వ్యాధి ద్వారా మరణాలు చెందినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించిందని చెప్పారు. క్యాన్సర్ రావడానికి మనం తీసుకునే ఆహార అలవాట్లు, మద్య పానం, ధూమపానం వాయు కాలుష్యం, ఎక్కువగా సూర్యరశ్మికి గురికావడం పరిసరాల పరిశుభ్రత లేకపోవడం, పురుషుల్లో గొంతు, స్త్రీలలోనూ రొమ్ము క్యాన్సర్ ఎక్కువగా రావడంతో మరణాల రేటు పెరుగుతుందన్నారు. త్వరలోనే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిపుణులైన క్యాన్సర్ వైద్యులచే స్క్రీనింగ్ చెక్ అప్ క్యాంపులను నిర్వహిస్తామని వెల్లడించారు.

చెకుముకి జిల్లా స్థాయిలో చిన్నగూడూరు విద్యార్థులు

నవతెలంగాణ-చిన్నగూడూరు



చిన్నగూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సాత్విక్, లక్ష్మణ్, గణేష్ ప్రథమ స్థానంలో నిలిచారని గైడ్ ఉపాధ్యాయులు రెహమాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, సతీష్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రేణుకాదేవి, పుష్పలీల, రఘుపతి, కొలిపాక శ్రీనివాస్, సోనీ, సతీష్ కుమార్, నాగూర్ మీరా, శ్రీలతలు అభినందన తెలిపారు.

బీజేపీ కార్పొరేట్, మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం





- సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం విలేజ్ ఎన్టీఆర్‌నగర్లో బానోత్ కైక, మట్టి ఏసు అధ్యక్షతన ఆదివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు కావస్తున్నా రైతంగ, కార్మిక, ప్రజల, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించలేదని, ప్రజాధనాన్ని ప్రభుత్వ ఆస్తులను బడా పెట్టుబడిదారీ కార్పొరేట్ సంస్థలకు దోచి పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండవసారి అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామనిచెప్పి ఉన్న ఉద్యోగాలు పీకేసిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు. గతంలో 8 గంటల పని దినాన్ని సవరించి, ఇప్పుడు బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 12 గంటల పని దినాన్ని బిజెపి అమలు చేసి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తెచ్చిందని, కనీస వేతనాల చట్టానికి స్వస్తి పలికిందన్నారు. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడికి గురి చేస్తుందన్నారు. కనీస వేతనం నెలకు రూ.26 వేల రూపాయలు ఇవ్వాలని, కార్మికులకు వర్తించే ఈపీఎస్ పెన్షన్ నెలకు రూ.10,000 పెంచాలన్నారు. మొన్న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రజలకు మేలు చేసే విధంగా లేదన్నారు. కార్మిక, ప్రజలు, రైతుల, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో చినిబుల్లి వీరమ్మ, యాకమ్మ, రంగమ్మ, భద్రమ్మ, విజయ, ద్వాలి, రామక్క, ఎల్లమ్మ, లక్ష్మి, బుచ్చమ్మ, మంజుల, వాగ్యా స్వామి, సామేలు, కవిత, జ్యోతి, సుభద్ర, కమ్లి తదితరులు పాల్గొన్నారు.

బంద్‌ను విజయవంతం చేయాలి :

సీఐటీయూ మండల కన్వీనర్ దుండి వీరన్న

మరిపెడ : నరేంద్ర మోడీ అవలంభిస్తున్న ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న సార్వత్రిక సమ్మెలో భాగంగా జరిగే భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని సీఐటీయూ మరిపెడ మండల కన్వీనర్ దుండి వీరన్న పిలుపు నిచ్చారు. ఆదివారం మండలంలోని తానంచర్ల గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బిల్డింగ్ అండ్ అథర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్‌ఫెడరేషన్ (సిఐటియు-అనుబంధ) సంఘం జిల్లా అధ్యక్షులు కొండఉప్పలయ్యతో కలిసి దుండి వీరన్న పాల్గొని మాట్లాడుతూ కార్మిక చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందన్నారు. అంతేగాక రైతు వ్యతిరేక నల్ల చట్టాల ద్వారా కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తుందన్నారు. నల్ల చట్టాలను రద్దు చేస్తున్నామని తాత్కాలికంగా వాయిదా వేసి, మళ్లీ ఆ చట్టాలు అమలుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న జరిగే కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ, ఉద్యోగ ఉపాధ్యాయ, సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మె జరుగుతుందని ఆయన ఈ సమ్మెను విజయవంతం చేయడం సీఐటీయూ అగ్రభాగాన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాధ్యక్షులు పోలేపాక వెంకన్న, కార్యదర్శి దేసోజు ఉపేంద్ర చారి, కోశాధికారి తేజావత్ భాస్కర్, ఉపాధ్యక్షులు గజ్జల దేవేందర్, సహాయ కార్యదర్శి తేజావత్ సిద్ధు, కార్యవర్గ సభ్యులు వెంకన్న, సురేష్, మాలు, వేణు, తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టు విలువలను కాపాడాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి

నవతెలంగాణ-మరిపెడ

జర్నలిస్టులు నైతిక విలువలను కాపాడుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి అన్నారు. ఆదివారం మరిపెడ పట్టణ కేంద్రంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన గంధసిరి రవిని సన్మానించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ రెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న సోషల్ మీడియా ప్రభావంతో పత్రికల నైతికత కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. సోషల్ మీడియా ఇంత వేగవంతంగా వస్తున్న దానికి ఎదురీగుతూ నేటికీ కొన్ని పత్రికలు సమాజంలో నిలదుకొని ముందుకు నడవడం అభినందనీయమే, అదే సందర్భంలో వాటి విలువల కోసం నేటి జర్నలిస్టులు కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. పత్రికల ద్వారానే మరుగున పడ్డ వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో చేస్తున్న కొన్ని కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా ఉండాలన్నారు. మహబూబాద్ జిల్లాలో మరిపెడ ప్రాంతం నుండి మొదటి సారిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా గంధసిరి రవి ఎన్నిక కావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పానుగోతు రామ్ లాల్, తెలంగాణ ఉద్యమ నాయకులు మాజీ జేఏసీ కన్వీనర్ మెంచ్ అశోక్, టియుడబ్ల్యూజే, (ఐజేయు) మండల అధ్యక్షులు సత్తార్ పాషా, జిల్లా సహా కార్యదర్శి జిన్నా లచ్చయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు అత్తర్ పాషా, ట్రైబల్ వెల్ఫేర్ జర్నలిస్టుల ఫోరం మరిపెడ మండల అధ్యక్షులు బోడ శ్రీనివాస్ నాయక్, బిఆర్ఎస్ పట్టణ నాయకులు గుండాగాని సుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-గార్ల



మనస్తాపంతో ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిన్న కిష్టాపురం పంచాయతీ మంగళ తండ ఎస్టీ కాలనీకి చెందిన పూనేం రాజ్ కుమార్ (28) అనే యువకుడు గత కొంత కాలంగా ఇంట్లో భార్య, భర్తల మధ్య జరుగుతున్న గొడవలతో మనస్తాపం చెంది శనివారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య పాల్పడ్డారు. మృతుడు రాజ్ కుమార్ తల్లి పూనెం సంతోషి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జీనత్ కుమార్ తెలిపారు.

నేడు సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వల్లూరి పద్మ వెంకటరెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఉంటుందని ఎంపీడీవో శ్యాంసుందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రునాయక్ హాజరవుతున్నట్లు తెలిపారు. మండల అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో హాజరు కావాలని కోరారు.

సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలి : కరుణాకర్

నవతెలంగాణ-పెద్దవంగర

ప్రతి పౌరుడు సమాజం పట్ల సేవ దృక్పథాన్ని కలిగి ఉండాలని రావుల కరుణాకర్ అన్నారు. గంటలకు గ్రామంలో తన నానమ్మ రావుల కమలమ్మ జ్ఞాపకార్థం గ్రామంలోని ప్రధాన వీధుల్లో బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతరులకు సేవ చేయడం ద్వారానే ఆత్మసంతృప్తి కలుగుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో విస్తృత స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కరుణాకర్ సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముక్తార్ పాషా, రావుల వెంకటసోములు, ఎరుకల సమ్మయ్య, కన్నె సంతోష్, కన్నె సతీష్, రావుల సతీష్, కొండ్రాతి శ్రీనాథ్, ముక్కావుల సంతోష్, జిలుకర ప్రసాద్, నూనెముంతల సోమన్న, బండి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండలంలోని లాలు తండాకి చెందిన భూక్యా అశోక్ తండ్రి హాము నాయక్(61) గత రెండు రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రతిభ హైస్కూల్ 2013-14 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు తమ మిత్ర బృందంతో కలసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసి తమకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ యాకుబ్ వాహెద్, రాకేష్, అనిల్ మిత్ర బృందం పాల్గొన్నారు.



ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్ట్ సేవలు అభినందనీయం

- కాంగ్రెస్ మండల ఇంచార్జి విజయ్ పాల్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్ట్ సేవలో అభినందనీయమని కాంగ్రెస్ మండల ఇన్చార్జి విజయ్ పాల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని రెడ్డికుంట తండాకు చెందిన మహిళలకు మండల ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, మాజీ సర్పంచ్ బానోత్ జగ్గా నాయక్ తో కలిసి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు నియోజకవర్గంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతుందని చెప్పారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ కొమురయ్య, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించడానికి మానసిక ధృఢత్వంతో ఉండాలి

- ఏబీసీడబ్ల్యూవో ఎం.సురేందర్

నవతెలంగాణ-నర్సంపేట



పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలంటే మానసిక ధృఢత్వంతో ఉండాలని ఏబీసీడబ్ల్యూవో ఎం.సురేందర్ అన్నారు. ఆదివారం బీసీ హాస్టలోవార్డెన్ పీ.భాస్కరావు అధ్యక్షతన నిర్వహించిన 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ శిక్షణసదస్సులో ఆయన మాట్లాడారు. పదవ తరగతి పరీక్షలకు సిద్ధపడాడానికి విద్యార్థులు మానసిక దఢత్వం కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు సిలబస్‌ను ఆ సొంతం రివిజన్ చేసుకునే క్రమంలో మానసిక ఒత్తిడికి గురికావొద్దన్నారు. ప్రణాళికబద్ధ వ్యూహంతో అధ్యాయాలు అభ్యాసం చేసినట్లయితే అత్యుత్తమ ఫలితాలను సాధించగలుగుతారన్నారు. ఈ పరీక్షల ముందు విలువైన కాలాన్ని సద్వినియోగం చేసువాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్‌లు, పరీక్షల పాడ్‌లు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు ఏ.రవి, డీ.వీరన్న, కే.రాకేష్, కే.అర్జున్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



గద్దర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ-కాజీపేట

ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహాన్ని హన్మకొండలో ఏర్పాటు చేయడానికి ఖాజీపేటలోని రైల్వే ఇన్స్టిట్యూట్‌లో సన్నాహక సమావేశం ఆదివారం రైల్వే జేఏసీ నాయకులు కొండ్ర నర్సింగరావు, దేవులపల్లి రాఘవేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సుమారు ఇరవై ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారులు సోమరామ్మూర్తి హాజరై మాట్లాడుతూ గద్దర్ సమానత్వం ప్రాతిపదికన మానవీయ సమాజాన్ని నిర్మించడానికి జీవితాంతం పోరాడారని అన్నారు. మాలమహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు మన్నె బాబురావు, విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్‌లు మాట్లాడుతూ గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పించడం గొప్ప విషయం అన్నారు. ఆయన విగ్రహం హన్మకొండ ప్రజలకు నిత్యం చైతన్యాన్ని అందిస్తుందన్నారు. అనంతరం సంఘం కన్వీనర్‌గా కొండ్ర నర్సింగరావును ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్, మచ్చ దేవేందర్, గుర్రపు సుధాకర్ రావు, గోవర్ధన్, బుంగ జ్యోతి రమణి, భాస్కర్, లక్ష్మి నారాయణ, సుంకరి బిక్షపతి, అర్జున్, నాగపూరి రాజయ్య, శ్రీనివాస్ నాయక్, రమేష్, మర్యాల కృష్ణ, నల్లెల రాజయ్య, యాదగిరి, వేదప్రకాష్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సేవరత్న నేషనల్ అవార్డుకు ఎంపిక

నవతెలంగాణ-మహాదేవపూర్

సేవారత్న 2024 జాతీయ అవార్డుకు కాటారం డివిజన్ బీసీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు ఆత్మకూరు స్వామి యాదవ్ ఎంపికైనట్లు బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు, అవార్డు సెలక్షన్ నేషనల్ కమిటీ చైర్మన్ నల్ల రాధాకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో స్వామి యాదవ్‌కు అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల సాహిత్యాలను ముందుకు తీసుకుపోవడానికి బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులు సంఘ సేవకులు స్వచ్ఛంద సంస్థలు, రచయితలు కవులకు అవార్డును అందజేస్తున్నామని అన్నారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 11న ఆంధ్రప్రదేశ్ తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ ఏడవ కాన్ఫరెన్స్ సందర్భంగా సేవరత్న నేషనల్ అవార్డును అందజేయనున్నట్లు వెల్లడించారు. సౌత్ ఇండియాలోని ఆరు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారు 600



మంది డెలిగేట్స్ హాజరవుతారని అన్నారు. స్వామి యాదవ్ మాట్లాడుతూ తనకుఅవార్డు ఎంపిక చేయడం పట్టవారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడితే సహించేది లేదు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

ఉద్యోగాల పేరిట మోసాలకు పాల్పడితే సహించేది లేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయ ణరావు హెచ్చరించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ముదిరాజ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 8 కంపెనీలతో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ ఉద్యోగం మీద కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై ఉద్యోగ మేళా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగం కల్పిస్తామని అర్థికమైన మోసాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ నమోదు చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగులను తీవ్రంగా మోసం చేశారని, నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షలు నిర్వహిస్తే పేపర్ లీకేజీ వల్ల అన్ని పరీక్షలు



రద్దయ్యాయని మండిపడ్డారు. కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టు వల్ల ఆర్థిక విధ్వంసం సష్టించారని అన్నారు. నిరుద్యోగ యువత వత్తి నైపుణ్యం ద్వారా ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పే మోసగాళ్లను నమ్మవద్దని అన్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న రోజుల్లో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తుందని అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన ముదిరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు చల్లూరు మధు, కాంగ్రెస్ జిల్లా నాయకులు అప్పం కిషన్, కాంగ్రెస్ నాయకులు, డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్, మెపా రాష్ట్ర అధ్యక్షులు రేగుల మొగిలి,ముదిరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.



ఆత్మవిశ్వాసంతో దేనినైనా జయించవచ్చు

- సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

నవతెలంగాణ - ములుగు

ఆత్మస్థైర్యం, ఆత్మవిశ్వాసంతో దేనినైనా జయించవచ్చునని మానుకోట సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్టుకు సాయం అందించి తస్లీమా మానవత్వాన్ని చాటుకున్నారు. ములుగు జిల్లా ఇంచర్ల గ్రామానికి చెందిన(వి6) జర్నలిస్ట్ కుంచం రమేష్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం మీడియా మిత్రుల ద్వారా తెలుసుకొని ఆదివారం వెళ్ళి అతన్ని పరామర్శించి రూ.25 వేల ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటానని అన్నారు. తస్లీమా వెంట మీడియా ప్రతినిధులు, సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.



సమస్యల పరిష్కారానికి కృషి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గణపాక సుధాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

దళితుల సమస్యలను మంత్రి సీతక్క దష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గనపాక సుధాకర్ అన్నారు. ఆదివారం మండలంలోని చల్వాయి గ్రామం గౌరారం గడ్డ ఎస్సీ దళితవాడలో దళితులతో విస్తత స్థాయి సమావేశాన్ని నిర్వహించి ఆయన మాట్లాడారు. దళితులకు ఉపాధి పరంగా ఆదుకునేందుకు పాటుపడతానని అన్నారు. స్థానిక అవసరాలు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ కి తెలియజేసితీరుస్తానని అన్నారు. రానున్న నెలరోజుల్లో పార్లమెంటరీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని అధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. దేశానికి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసే వరకు అందరు ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చుక్క కొమురయ్య, గజ్జల రాకేష్, జాగటి సతీష్, జాగటి కష్ణ, కన్నం ఎల్లేష్, మేడ మహేష్, గజ్జల శివ, ఎర్రబెల్లి రమేష్, పసులది నిమేష్, ఇల్లందుల నారాయణ, ఇల్లందుల శేఖర్, గంగరపు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-ఏటూరునాగారం

మండల కేంద్రంలో ఆదివారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1990-91 బ్యాచ్‌కు చెందిన ఎస్ఎస్సి పూర్వ విద్యార్థులు 33 సంవత్సరాల తర్వాత అపూర్వ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా నాటి గురువులను ఆహ్వానించి మెమోంటోలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సభ అధ్యక్షతగా గురువులు కెఎస్‌రావు వహించగా అతిధులుగా లక్ష్మీ నరసింహారావు పాల్గొని మాట్లాడారు. ఇలాంటి సమ్మేళనం అద్భుత ఘట్టమని అన్నారు. పాఠశాల అభివద్ధికి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి, కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు తాము కృషి చేస్తామన్నారు. వైద్యులువరప్రసాదరావు, ఎంజీఎం హెచ్ఓడి వైద్యులు బిక్షపతి రావు, మాజీ తహసీల్దార్ నూతి భాగ్యాలు వారి అనుభవాలు నెమరు వేసుకున్నారు. పాఠశాలకు పూర్వ విద్యార్థి కాకుల మర్రి ప్రదీప్ కుమార్ మైక్ సెట్‌ను బహుమతిగా అందించారు. అనంతరం అందరూ పాఠశాల అభివద్ధికి కొంత నిధిని సమకూర్చారు. ఉపాధ్యాయులు ఎన్ కిషన్ రావు, ఎం నరసింహ రాములు, రాజశేఖర్ వరలక్ష్మి, చంద్రమౌళి, సుధాకర్ వేణుగోపాల్, దశరథం, ప్రస్తుత జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు, పూర్వ విద్యార్థులు కాకులమర్రి ప్రదీప్, గోరంట్ల సత్యం, శిరీష వడ్లబిక్షపతి, బ్రహ్మానంద చారితోపాటు 120 మంది పాల్గొన్నారు.

గరం..గరంగా.. మండల సర్వసభ్య సమావేశం

- అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదు
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-రేగొండ

మండల అభివద్ధిలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో స్థానిక ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం మండలంలోని వివిధ శాఖల అధికారులు వారి వారి శాఖల పరిధిలోని నివేదికలు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే వివిధ శాఖల అధికారులతో అభివద్ధిని అడిగి తెలుసుకుని మాట్లాడారు. మండల సర్వసభ్య సమావేశానికి జిల్లా అధికారులు కూడా రావాలని,



సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. రానున్న వేసవి దష్ట్యా గ్రామాలలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పని చేయాలని తెలిపారు. చెడిపోయిన బోర్లకు మరమ్మతులు చేయాలన్నారు. పనుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు గ్యారంటీలో రెండు గ్యారంటీలను అమలు చేశామని, మిగతా రెండు గారెంటీలను త్వరలోనే ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని అన్నారు. బీఆర్ఎస్ లేనిపోని ఆరోపణలు చేయడం సిగ్గు చేటని అన్నారు. అన్ని గ్రామాల్లో కొత్త పెన్షన్ల ఎంపిక చేయడం జరుగుతుందని, త్వరలోనే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ,కొత్త రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. అనంతరం ఎంపీపీ దంపతులు భారీ గజమాలతో ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం గ్రామాల్లో ప్రత్యేక అధికారులు పరిచయం చేసుకోగా వారిని ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీఆర్డీఓ పీడీ పురుషోత్తం, డీపీఓ ఆశాలత, తాసిల్దార్లు సత్యనారాయణ స్వామి, రవికుమార్, ఎంపీడీవో సురేందర్ గౌడ్, ఎంపీఓ రాంప్రసాద్, ఏవో వాసుదేవ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ హిమా బిందు, వెటర్నరీ డాక్టర్లు శ్రీకాంత్ రెడ్డి, మైథిలి, పి ఆర్ ఎఈ సతీష్ బాబు, జిల్లా కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ రహీం, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

16న జరిగే సమ్మెను విజయవంతం చేయాలి

- కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆతుకూరి శ్రీధర్
- జిల్లా కేంద్రంలో సంతకాల సేకరణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఈనెల 16 న జరిగే దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె గ్రామీణ బందును విజయవంతం చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆతుకూరి శ్రీకాంత్ కోరారు ఆదివారం జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ ప్రధాని నరేంద్ర మోడీ కార్మికులు వ్యవసాయ కూలీలు, రైతుల సమస్యల పరిష్కా రంతోపాటు సామాన్య ప్రజలపై మోపుతున్న పన్నులు,అధిక ధరలను నియంత్రించాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు నిర్ణ



యించి, నాలుగు లేబరు కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అధికారానికి రైతంగా, కార్మిక వ్యవసాయ కూలీల సామాన్య ప్రజల సమస్యలు పరిష్కరిం చడంలో విఫలమైందన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీని విస్మరించి, నేడు ఉద్యోగ కల్పనా పడిపోయిందన్నారు. ధరలను నియంత్రి స్తామని చెప్పిన ఎన్నడు లేనంతగా ధరలు పెరిగిపోయాయన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తెచ్చారని తెలిపారు. పీఎఫ్, ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తుందన్నారు. అన్ని రంగాల్లో శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ఆరోపించారు. గ్రామీణ ఉపాధి హామీకి బడ్జెట్ తగ్గిస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టామన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సురేష్, మహేష్, రాజేష్ సాయికుమార్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

అవిశ్వాసం కక్ష సాధింపు చర్య : గణపురం సొసైటీ చైర్మెన్

నవతెలంగాణ-గణపురం

తనపై అవిశ్వాసం పెట్టడం ముమ్మాటికి కక్ష సాధింపు చర్య అని గణపురం సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్ర రెడ్డి అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గణపురం సొసైటీ చైర్మన్ ఎన్నికల్లో అప్పటి ఏఐఎఫ్‌బి పార్టీ బీఆర్ఎస్ పార్టీ రాజకీయ పరస్పర ఒప్పందంతో ఏకగ్రీవంగా ఎన్నికై ప్రజలకు పార్టీలకతీతంగా సేవచేస్తూ చైర్మన్‌గా కొనసాగుతున్నానని అన్నారు. తనపై అవిశ్వాసం పెట్టడం అధికార పార్టీ రాజకీయ కక్ష సాధింపు చర్య అన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కోలేక కుట్ర చేస్తున్నా?



రని, అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాని అన్నారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి-జ్యోతికి రుణపడి ఉంటానని తెలిపారు. చైర్మెన్ ఎన్నికల్లో ఏకగ్రీవానికి సహకరించిన వివిధ పార్టీ నాయకులకు, గత నాలుగు సంవత్సరాలు తనకు సహకరించిన సొసైటీ పాలకవర్గ సభ్యులకు, కార్యాలయ సిబ్బందికి, అధికారులకు, పార్టీ పెద్దలకు, మండల రైతులకు కతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే అనుచరులు తనపై దాడి చేసిన సమయంలో నాకు అండగా ఉన్న తన సహచర మిత్రులపై, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. పోలీస్‌లు ఇబ్బంది పెట్టి కేసులు పెట్టడం సరైన విధానం కాదని హితవు పలికారు. ఎమ్మెల్యే అనుచరుల నుండి తనకుకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండా పార్టీ..

- సీపీఐ జిల్లా కార్యదర్శి కె రాజ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

దేశంలో ఎన్ని పార్టీలు ఉన్న పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండా పార్టీ దేనని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. ఆదివారం భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని సుభాష్ కాలనీ శాఖ సమావేశం కొరిమి సుగుణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా శాఖ సమావేశ సందర్భంగా సుభాష్ కాలంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిపిఐ జెండాను ఎగరవేసి శాఖ సమావేశాన్ని రాజ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సుభాష్ కాలనీలో గతంలో సింగరేణి ఏర్పడి కార్మికులు అనేక ఇబ్బందులు పడుతుంటే సుభాష్



కాలనీ ఏర్పాటుచేసి ప్లాట్లు పెట్టించి కాలనీ ఏర్పాటు చేసిన ఘనత సిపిఐ పార్టీ దేనని అన్నారు. కాలనీలో రోడ్లు మంచినీటి సమస్య డ్రైనేజీలను ఏర్పాటు చేసి అనేక సమస్యలకు పరిష్కరించామని తెలిపారు. ఇప్పుడున్న బూర్జువ పార్టీలు డబ్బుల కోసమే రాజకీయాలు చేస్తున్నా యని గెలుపు ఓటములు సహజంగా తీసుకొని ప్రజల పక్షాన సిపిఐ పార్టీ పోరాడుతుందని అన్నారు. సిపిఐ పార్టీకి 100 సంవత్సరాల చరిత్ర ఉందని, అనేకమంది నిలువ నీడలేని పేదలకు వేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సిపిఐదేనని తెలిపారు. నూతనంగా ఎన్నికైన శాఖ సభ్యులు పార్టీ బలోపేతానికి కషి చేయాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన శాఖ కమిటీకి రాజ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్,కోరిమి సుగుణ, క్యాతారాజు సతీష్, నూకల చంద్రమోగిలి, సుధాకర్, తాల్ల పోశం,పొనగంటి లావణ్య, అరబోయిన వెంకటేష్, పీక రవి, గోలి లావణ్య, పుప్పాల వనిత, సంధ్య, అజయ్, వినయ్ రేవతి మమత తదితరులు పాల్గొన్నారు.

'పదవి' మేడారం స్థానికులకే ఇవ్వాలి

- కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రానా రమేష్

నవతెలంగాణ- తాడ్వాయి

మేడారం మహా జాతర కు, మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అధ్యక్ష పదవిని మేడారం ఆదివాసి నాయకుల స్థానికులకే ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సిద్దబోయిన రానా రమేష్ అన్నారు. ఆదివారం మేడారంలో నవ తెలంగాణతో ఆయన మాట్లాడుతూ మేడారంలో ఉండే స్థానికులకు మేడారం జాతరపై గ్రిప్(పట్టు) ఉంటుందని, మేడారం మహా జాతర అభివద్ధికి సహాయపడతారని అన్నారు. మేడారంలో స్థానికంగా ఉండి ఎన్నో ఇబ్బందులు వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని అందరూ ఇబ్బందులలో ఉన్నారని తెలిపారు.



మేడారం జాతర అభివద్ధి జరగాలంటే మేడారంలో స్థానికంగా ఉన్న ఆదివాసులకి మేడం ట్రస్ట్ కూడా చైర్మన్ ఇవ్వాలని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని మంత్రి సీతక్క దష్టికి తీసుకుపోన్నట్టు తెలిపారు.

అందరూ భాగస్వాములు కావాలి

- జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ నవీన్‌కుమార్

నవతెలంగాణ-గణపురం



కోటగుళ్ళు అభివద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్ కుమార్, సుమతి దంపతులు అన్నారు. ఆదివారం వారి కుమారుడు కరణ్ జన్మదిన సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి గణపతికి, గణపేశ్వర స్వామికి , నందీశ్వరునికి భవానికి పూజలు చేశారు. గోశాలలో పనిచేసే వారికి రూ.20 వేల వేతనాన్ని అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు నరేష్ వారికి ప్రసాద వితరణ చేపట్టారు.

ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి

ఏపీఓ గిరి హరీష్

నవతెలంగాణ-మల్హర్‌రావు



కూలీలు ఉపాధిహామీ చట్టాన్ని వినియోగించుకోవాలని మండల ఉపాది ఏపీఓ హరీష్ కూలీలకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామపంచాయతీ పరిధిలోని మిర్చి తోటల వద్దకు వెళ్లి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు వంద రోజులు పని చేయాలని, ఒక రోజుకు దినసరి వేతనం రూ.272 చొప్పున 100 రోజులకు రీ.27,200 పొందాలని వివరించారు .ఈ కార్యక్రమంలో టెక్నిక్ అసిస్టెంట్ రేగ శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ మెడగాని రాజయ్య పాల్గొన్నారు.

లబ్ధిదారుకు ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని వళ్లెంకుంట గ్రామానికి చెందిన పావిరాల రాజమల్లు ఇటీవల అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చేరింది. వైద్య ఖర్చుల కోసం సహాయ నిమిత్తం ఆమె కుటుంబ సభ్యులు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబును ఆశ్రయించారు. ఇందుకు మంత్రి దుద్దిళ్ల రూ.1.25 లక్షల సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసిని మంజూరు చేయించారు. ఆదివారం ఆసుపత్రి సహాయ కులు బాధిత కుటుంబానికి ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు.ఇందుకు మంత్రికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

క్రీడల్లో 'శ్రీ నారాయణ' విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రంలోని శ్రీ నారాయణ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. ఆదివారం పర్కల్‌లో జోనల్ స్థాయి అబాకస్ పోటీలు జరగగా మండల స్థాయి పోటీల్లో మన్వితచందర్ ప్రథమ బహుమతి, యోగశ్రీ కన్సోలేషన్ బహుమతి సాధించారు. విజేతలను కరస్పాండెంట్ ఎ.భానుచందర్, ప్రిన్సిపాల్ ఎ.స్రవంతి, డైరెక్టర్ ఎస్ .రవి, అబాకస్ ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు సొసైటీ చైర్మన్ పై అవిశ్వాసం

నవతెలంగాణ-గణపురం

గణపురం సొసైటీ చైర్మన్ పై నేడు అవిశ్వాసం పెట్టారు గత నాలుగు సంవత్సరాలుగా సొసైటీ చైర్మన్‌గా ఉన్న పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి పై సొసైటీ డైరెక్టర్లు అవిశ్వాసం పెట్టగా దాన్ని పరిశీలించిన అధికారులు నేడు గణపురం సొసైటీలో అవిశ్వాసంపై నెగ్గించుకోవాలని అధికారులు సమయమిచ్చారు.'ం 11 మంది డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీఆర్ఎస్ నుండి చైర్మన్ తప్ప మరెవరు లేరు. దీంతో నేడు సొసైటీ చైర్మన్ పై అవిశ్వాసం నెగ్గిగ కొత్త చైర్మన్ నియామకం జరగనుంది.

నేషనల్ దళిత్ యూత్ సమ్మిట్‌కి 'శ్రీకాంత్' ఎంపిక

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



నేషనల్ దళిత్ యూత్ సమ్మిట్ కి జిల్లాకు చెందిన డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అతుకూరి శ్రీకాంత్ ఎంపికయ్యారు. డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సిఇసి ఆధ్వర్యంలో ఈనెల 18న పంజాబ్ రాష్ట్రంలోని చండీగర్ లో జరుగుతున్న నేషనల్ దళిత్ యూత్ సమ్మిట్ కి హాజరు కానున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తన ఎంపికకు కషి కషి చేసిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. మరింత రెట్టింపు ఉత్సాహంతో యువజన ఉద్యమాలలో పనిచేస్తామని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

మినీ మేడారం జాతర కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలంలోని ములకలపల్లి మొగుళ్లపల్లి గ్రామాల మధ్య జరిగే సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతర కమిటీని రెండు గ్రామాల డైరెక్టర్లు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జాతర ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా చదువు అన్నా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆలూరి గంగాధర్ రావు ఉపాధ్యక్షులుగా మలసాని నర్సింగారావు, బుర్ర మహేందర్, ఎలేటి రాజిరెడ్డి, బుర్ర సదయ్య బండారి బొందయ్య రాజయ్య పడిదల జగ్గారావు,కొడారి ఓదెలు, సహాయ కార్యదర్శులుగా శనిగరపు లింగయ్య, వెనేడ్ల రవి, చెక్క కొమురయ్య పసునూటి సారా పాపయ్య,కోశాధికారులుగా వీణవంక చారి, దండ బోయిన రాజీరు, కట్కూరి శ్రీధర్, వెన్నెంఢ్ల సదయ్య ,కార్యవర్గ సభ్యులుగా వీణవంక నవీన్ కుమార్, రక్తాని గోపాల్ రావు, పడదల నర్సింగారావు, వీణవంక రాజు,చింతకింది నగేష్, కనకిరెడ్డి మల్లయ్య వీణవంక రాజన్న,బండారి పోశయ్య, ఓనపాకల బాబు,నల్లభీం మల్లయ్య, గాజుల దామోదర్, బత్తిని శంకరయ్య, వీణవంక నిరంజన్, సదయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఫారెస్ట్ కాలేజ్ అండ్ రిసారాస్ ఇనిస్టిట్యూట్ ప్రెసిడెంట్‌గా సాయిదీప్

నవతెలంగాణ-రేగొండ



ఫారెస్ట్ కాలేజ్ అండ్ రిసారాస్ ఇన్టిట్యూట్ ఎన్ఎస్‌యుఐ ప్రెసిడెంట్‌గా రేగొండ మండలంలోని బాగిర్తిపేట గ్రామానికి చెందిన తాళ్లపల్లి సాయి దీప్ ను ఎమ్మెల్సీ బాలమురు వెంకట్ ప్రకటించినట్లు ఆయన తెలిపారు. కాగా వైస్ ప్రెసిడెంట్ గా రావుల రోహిత్ జనరల్ సెక్రెటరీగా వెంకటేశ్వర రెడ్డి ,సెక్రటరీలుగా సాహిత్ రెడ్డి, వరుణ్, దీపక్ గౌడ్, నౌసీన్‌లను ప్రకటించారు. కాగా తమ పై నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు డాక్టర్ బాలమురి వెంకట్ నర్సింగ్ రావు, రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, మండల నాయకులకు వారు కతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
సోమవారం | ఫిబ్రవరి 05, 2024 | www.navatelangana.com

మేడారంలో ప్రభుత్వ విప్ మొక్కులు

నవతెలంగాణ-మరిపెడ

మేడారంలో సమ్మక్క-సారలమ్మను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్, ఆయన సతీమణి డాక్టర్ జాటోత్ ప్రమీలతో కలిసి ఆదివారం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని అన్నారు. రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి చేశారన్నారు. వనదేవతల ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ప్రభుత్వ అధికారులు ఆయన కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.



పక్కా ప్రణాళికతో బందోబస్త్ నిర్వహణ

- అంతరాయం లేకుండా వాహనాల రాకపోకలు

నవతెలంగాణ -తాడ్వాయి

సమ్మక్క సారక్క జాతర ఇంకా 18 రోజులు మిగిలి ఉండగానే అమ్మ వార్ల దర్శనానికి భక్తులు భారులు తీరారు. ఆదివారం నాడు మేడారం జాతరకు మునుపెన్నాడు లేని విధంగా ఒక్క రోజే 6 లక్షల మంది భక్తులు జాతరకు విచ్చేసారు. కాగా పక్కా ప్రణాళికతో పూర్తి సంసిద్ధంగా ఉన్న పోలీస్ శాఖ 1000 మంది పోలీసులతో భారీ బందోబస్త్ ను సిద్ధం చేసారు. ఈ రోజు సుమారుగా 10000 వాహనాలు రాకపోకలు జరుపగా క్రమపద్ధతిలో వాహనాలను మళ్లించి పార్కింగ్ స్థలాలకు చేర్చడం జరిగింది. జిల్లా ఎస్ పి డా. శబరిష్, సీసీటీవీ నిఘా నేత్రాల ద్వారా వాహనాల రాకపోకలను గమనిస్తూ ఊరటం కాల్వపల్లి పార్కింగ్ స్థలాలకు వాహనాలు మళ్లింపు, గద్దెల ప్రాంగణాన్ని, జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాల పరిసరాలను మేడారం కంట్రోల్ రూమ్ నుండి నిరంతరం పర్యవేక్షిస్తూ సిబ్బందికి ఎప్పటికప్పుడు వైర్లెస్ సెట్ లో సూచనలు చేస్తూ





13 ప్రధాన సెక్టార్లలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించే విదంగా డ్రోన్ కెమెరా తో సమస్యత్మక ప్రాంతాలను ద్విచక్ర వాహనాల ద్వారా చేరుకొని పరిస్థితిని చక్క దిద్ది విజయవంతంగా బందోబస్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి అశోక్ కుమార్, ఏ ఎస్ పి ఏటూరునాగారం సిరిశెట్టి సంకీర్త్, డి ఎస్ పి ఎన్ రవీందర్, వివిధ జిల్లాల సిఐ లు, ఎస్ఐలు పాల్గొన్నారు.



ఆర్ఎంపీ, పీఎంపీల ఆధ్వర్యంలో సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కుదురుపల్లి గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యుల పదవి కాలం ముగిసింది. జిల్లా ఆర్ఎంపి, పీఎంపీ ప్రధాన కార్యదర్శి దొడ్ల అశోక్ ఆధ్వర్యంలో వారిని ఆదివారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కోట లక్ష్మి సమ్మయ మాట్లాడుతూ గ్రామంలో చాలా అభివృద్ధి చేశామన్నారు. సీసీరోడ్డులు డ్రైనేజీలు, వీధి లైట్లు, పల్లె ప్రకృతివనం, స్మశాన వాటిక, తదితర అభివృద్ధి కార్యక్రమాలు వార్డు సబ్యులు, ఉపసర్పంచ్ గ్రామస్తుల సహకారంతో చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్మన్, వార్డు సభ్యులు వంశీ వెంకటేష్, శేషికాంత్ జగరి సమ్మక్క, జిముడా సరక్క, గోగుల పోషక్క, మడే మల్లక్క పాల్గొన్నారు

మెపా ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా......

నవతెలంగాణ -కోల్ బెల్ట్

జయశంకర్ భూపాల పల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మెపా) ఆధ్వర్యంలో సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్తగట్టు శ్రీనివాస్, రేగుల మొగిలి నేతత్వంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్,కోశాధికారి జోడు ఈశ్వర్ ముదిరాజ్, మేపా సోషల్ మీడియా ఇంచార్జ్ జోడు ప్రదీప్, ముదిరాజ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చెక్క బాబురావు సారధ్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య(న్యూ సైన్స్) మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని నిరుద్యోగ యువతకు బాసటగా నిలుస్తూ ఉపాధి కల్పనకు తమ వంతు కర్తవ్యంగా మెపా ముందుకు రావడం హర్షణీయమని అభినందించారు. అనంతరం సంఘ గౌరవ, రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ... సుమారు 200 నిరుద్యోగ యువత హాజరయ్యారని, ఎనిమిది కంపెనీలు ఉపాధి కల్పనకు ముందుకు వచ్చాయని పేర్కొన్నారు. 52 మందిని షార్ట్ లిస్టులో ఎంపిక చేశారని , 15 మందికి నియామక పత్రాలు కూడా జారీ చేశారని తెలిపారు. మిగిలిన వారికి రెండవ లెవెల్ లో పరీక్ష ఉంటుందని ఆ తర్వాత వారికి కూడా నియామక పత్రాలు వస్తాయని అన్నారు. విద్యా, ఉద్యోగం, సాధికారత లక్ష్యంగా మెపా పనిచేస్తుందని, విద్యా ఉద్యమం, సామాజిక చైతన్యం రెండు కళ్ళుగా నిరుద్యోగ యువతను ప్రోత్సహించేందుకు నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి పెండెం మధుసూదన్, వ్యవస్థాపక రాష్ట్ర కమిటీ సభ్యులు పోతిరెడ్డి సత్తయ్య, పిట్టల శ్రీనివాస్, బీస రమేష్, పెండ్యాల వెంకటేష్, పరమేశ్వర్, పుట్ట తిరుపతి, కట్ల శ్రీధర్, సతీష్, పడమటి నరేష్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ పద్మ తదితరులు



పాల్గొన్నారు.

రమాబాయి అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయాలి

వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్

నవతెలంగాణ-మల్హర్ రావు

భారత రాజ్యాంగ నిర్మాత, బారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆల్ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ 542 (ఏఈడబ్ల్యుఎస్) ఆదేశాల మేరకు ఫిబ్రవరి 11న మల్హర్ మండలంలోని కొయ్యూర్ కమ్యూనిటీ హాల్లో రమాబాయి జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆల్ ఎంప్లాయిస్ సొసైటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్, కాళేశ్వరం జోనల్ యూత్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ తెలిపారు. ఆదివారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో



సంబంధి కరపత్రాలను ఆవిష్కరించి వారు మాట్లాడారు. ప్రజలందరూ స్వచ్ఛందగా తరలి వచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బండి సుధాకర్,ప్రజా సంఘాల నాయకులు పీక కిరణ్, అక్కల బాపు యాదవ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేశారపు నరేశ్,ఇందారపు ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి కొండ రాజమ్మ,బోడ బాపు,కత్తెరమల్ల శ్రీనివాస్, లింగమల్ల రంజిత్,తదితరులు పాల్గొన్నారు.



మానవత్వం చాటుకున్న మిత్రులు

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండలం లింగాల గ్రామానికి చెందిన రజినీకాంత్ కుమార్తె అనారోగ్యంతో మరణనించింది. తనతో పదోతరగతి వరకు కలిసి చదువుకున్న మిత్రులు విషయం తెలుసుకుని ఆదివారం లింగాల గ్రామంలోని వాళ్ళ కుటుంబ సభ్యుల్ని కలిసి ఆర్థిక సాయం అందించి మానవత్తం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సతీష్, రజినీకాంత్,అరుణ్,కష్ణమూర్తి, ఓదెలు, మధుకర్, పరమేష్, సాగర్, నిరంజన్,అనిల్,శ్రీను,రాజు,శ్రీకాంత్, ప్రవీణ్, రమేష్, రాజేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

గుడ్ మార్నింగ్ పాఠశాలలో ఘనంగా సాంస్కతిక కార్యక్రమం

నవతెలంగాణ-మహాదేవపూర్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని గుడ్ మార్నింగ్ పాఠశాలలో శనివారం రాత్రి పాఠశాలలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. కళాత్మకత ఉట్టిపడేలా చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు సభికులచే హర్షధ్వానాలు మారుమ్రోగేలా చేశాయి. విద్యతో పాటు ప్రతిభను వెలికి తీసేలా నిర్వహించే పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ గుడ్ మార్నింగ్ పాఠశాల సత్తాను చాటుతుంది. ఈ సందర్భంగా వివిధ సాంస్కతిక సాంప్రదాయాలను తెలియజేసేలా ఆయా వేషధారణలతో చిన్నారులు ఇచ్చిన ప్రదర్శనలు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఎం ఎం శశి, ప్రధానోపాధ్యాయులు ఆని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





చంద్రుపట్ల సునీల్ రెడ్డికి సత్కారం

నవతెలంగాణ-మహాదేవపూర్

బీజేపీ పెద్దపల్లి జిల్లా నూతన అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన చంద్రుపట్ల సునీల్ రెడ్డిని ఆదివారం మహాదేవ్ పూర్ మండల మండల ప్రధాన కార్యదర్శి సూరం మహేష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎవరికి టికెట్ ఇచ్చినా గెలిపించి తీరుతామని స్పష్టం చేశారు.

నేడు మండలంలో మంత్రి పర్యటన

నవతెలంగాణ-మహాదేవపూర్

నేడు ఉదయం 11:00 గంటలకు ఏఐసిసి కార్యదర్శి, ఐటీ, ఇండస్ట్రీస్, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మండల ప్రజా పరిషత్ కార్యాలయ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకానున్నారని ఎంపీపీ బాన్సోడ రాణిబాయి-రామా రావు, మండల పార్టీ అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాబు ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని గ్రామాల తాజా మాజీసర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబెర్స్, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకురాల్లు, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, బీసీ సెల్, మీడియా మిత్రులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కాళేశ్వరం ఆలయంను హైకోర్టు జడ్జి సందర్శన

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని ఆదివారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జెడ్జి నంద దర్శించుకున్నారు. వారికి అర్చక స్వాములు రాజగోపురం నుండి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, ఆలయ ధర్మకర్త శ్యాం సుందర్ దేవ్త, భూపాలపల్లి జిల్లా జడ్జ్ గారు, మంచిర్యాల జిల్లా జెడ్జి, చెన్నూర్ జెడ్జి, కాటారం డీఎస్పీ రాంమోహన్‌రెడ్డి, ఎస్సై లక్ష్మణరావు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.





ఎల్కేశ్వరం ప్రజలకు కృతజ్ఞతలు

- మాజీ సర్పంచ్ ఇమ్మడిశెట్టి మల్లక్క

నవతెలంగాణ-మహాదేవపూర్

సర్పంచ్ పదవి కాలంలో వెన్నంటి ఉండి సహకరించిన గ్రామప్రజలకు, ఉపసర్పంచ్, వార్డుసభ్యులకు, గ్రామ కో ఆప్షన్, గ్రామ ఎంపిటిసి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయితీ సిబ్బంది, ప్రభుత్వ ఉపాధ్యా యులు, గ్రామ పోలీస్ అధికారి ,లైన్ మెన్, వాటర్ మెన్, ఏఎస్ఎం, అంగన్వాడి ఉపాధ్యాయులు, వర్కర్, ఫీల్డ్ అసిస్టెంట్, కారో బర్, గ్రామ మల్టీ పర్పస్ వర్కర్, ప్రతి ఒక్కరికి మాజీ సర్పంచ్ ఇమ్మడిశెట్టి మల్లక్క కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ గా బాధ్యతల్లో ఉన్నప్పటి వరకు ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నానన్నారు. ప్రజల సహకారం లేనిదే నేను లేన్నారు. సర్పంచ్ పదవికి మాత్రమే పరిమిత కాలము, కానీ ప్రజల సేవకు పరిమిత కాలం అంటూ లేదన్నారు. ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు. భవిష్యత్తు లో మరిన్ని సేవలందిస్తానని అన్నారు.

ప్రయాణికులలకు పొంచి ఉన్న ప్రమాదం.. !

పట్టించుకోని రోడ్డు రవాణా శాఖ అధికారులు

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని అశోక్‌నగర్ గ్రామం నుండి పాకాల వెళ్లే రహదారి ప్రయాణికులకు ప్రమాదకరం గా మారింది. గత వర్షాకాలంలో భారీ వర్షాలు కురవడంతో వరద ప్రవాహానికి రోడ్డు కొట్టుకొని పోయి రెండు ప్రక్కన పెద్ద గుంతగా ఏర్పడింది. సంవత్సరం గడుస్తున్న రవాణా శాఖ అధికారులు కన్నెత్తి చూసిన దాఖలు లేవని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పర్యాటక ప్రాంతమైన పాకాల సరస్సును వీక్షించడానికి ఎంతో మంది ప్రయాణికులు రహదారిపై ప్రయాణిస్తుంటారు. అశోక్ నగర్ గ్రామ శివారు మూలమలుపు కావడంతో ద్విచక్ర వాహనదారులు పలుమార్లు ప్రమాదం నుండి బయటపడిన సంఘటనలు కూడా ఉన్నాయని స్థానికులు తెలిపారు. రాత్రి వేళలో ప్రయాణించే ప్రయాణికులకు వరద తాకిడికి కొట్టుకపోయిన రహదారి ప్రమాదకరంగా



మారింది. ప్రయాణికుల ప్రాణాలు కోల్పోకముందే రవాణా శాఖ అధికారులు స్పందించి ప్రయాణికులకు అండగా నిలచి రహదారి మరమ్మత్తులు వెంటనే చేపించాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.